# నా తొలి ప్రసంగం కంటే బాగుంది

ఢిల్లీ: లోక్ సభలో తన సోదరి ప్రియాంక గాంధీ చేసిన ప్రసంగంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. తన తొలి ప్రసంగం కంటే ప్రియాంక ప్రసంగం బాగుందని కితాబునిచ్చారు. చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారన్నారు. ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారన్నారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి గెలిచారు. తాజాగా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభలో ఆమె తొలి ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంపై రాహుల్ గాంధీ పైవిధంగా స్పందించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్ సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. విపక్షాల తరఫున ప్రియాంక గాంధీ చర్చను ప్రారంభించారు. ప్రసంగం సందర్భంగా ఆమె బీజేపీ, ఆరెస్సెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఒక వ్యక్తి కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించిందన్నారు. కానీ లోక్ సభ ఫలితాల్లో పూర్తి మెజార్టీ రాకపోవడంతో బీజేపీ వెనక్కి తగ్గిందన్నారు.

## భూమిని ఢీకొట్టబోతున్న ఆస్టరాయిడ్?...
# మన ఇస్రో శాస్త్రవేత్తల హెచ్చరిక

ఢిల్లీ: అంతరిక్షంలో తిరుగుతున్న ఒక భారీ ఆస్టరాయిడ్ భూమిని ఢీకొట్టే అవకాశం ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఇస్రో' శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆ ఆస్టరాయిడ్ ఢీకొంటే దారుణమైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ ఆస్టరాయిడ్ పై ఇస్రో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు వివరాలను ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తాజాగా వెల్లడించారు.

మరో ఐదేళ్లలో ఢీకొనే చాన్స్...

అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్ భవిష్యత్తులో భూమికి అత్యంత సమీపంగా వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. సుమారు 450 మీటర్ల పొడవు, 170 మీటర్ల వెడల్పు ఉన్న ఈ ఆస్టరాయిడ్... 2029 ఏప్రిల్ 13న భూమికి అత్యంత దగ్గరగా అంటే.. కేవలం 32 వేల కిలోమీటర్ల సమీపం నుంచి దూసుకువెళుతుందని తేల్చారు. అంటే భూమి చుట్టూ స్థిర కక్ష్యలో తిరిగే కమ్యూనికేషన్ శాటిలైట్ల కంటే కూడా ఇది దగ్గరగా వస్తుండడం గమనార్హం.

'నేత్ర' ఆధ్వర్యంలో పరిశోధన

అపోఫిస్ మన యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్య కంటే పెద్దదని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అపోఫిస్ భూమిని ఢీకొట్టే పరిస్థితి, దాని గమనం, ఇతర అంశాలపై ఇస్రోలోని 'నేత్ర (నెట్ వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్ (ట్రాకింగ్ అండ్ అనాలసిస్)' విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో నాసాకు చెందిన ఒసిరిస్ ఆర్ఈఎక్స్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రామ్సెస్ విభాగాలతో ఆస్టరాయిడ్లపై పరిశోధనలో కలసి ముందుకువెళుతున్నట్టు వివరించారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
# మరోసారి అరుదైన గౌరవం

ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితా లో చోటు సాధించారు. ఫోర్బ్స్ ఏటా వ్యాపారం, వినోదం, రాజకీయ, దాతృత్వం తదితర రంగాల నుంచి ప్రభావవంతమైన వ్యక్తుల ర్యాంకింగ్‌లను విడుదల చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ నుంచి మొత్తం ముగ్గురికి చోటు దక్కింది. అందులో నిర్మలమ్మ తొలి స్థానంలో నిలిచారు. ఇక వరుసగా ఆరో సంవత్సరం ఈ జాబితాలో ఆమె చోటు దక్కించుకోవడం విశేషం. శక్తిమంతమైన మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ తొలిసారి 2019లో చోటు దక్కించుకున్నారు. ఆ ఏడాది ఆమెకు 34వ ర్యాంక్ దక్కింది. 2020లో 41వ స్థానం, 2021లో 37వ స్థానం సాధించిన ఆమె 2022లో 36వ స్థానం, 2023లో 32వ స్థానంలోనిలిచారు. ఇప్పుడు 28వ స్థానంలో చోటు దక్కించుకోవడం విశేషం. ఏటా తన స్థానాన్ని మెరుగుపరుచుకుంటూ వస్తున్నారు. ఇక నిర్మలమ్మ తర్వాత ఈ జాబితాలో ప్రముఖ ఐటీ సంస్థల్లో ఒకటైన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్, హెచ్‌సీఎల్ కార్పొరేషన్ సీఈవో అయిన రోష్ని నాడార్ మల్హోత్రా 81వ స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బయోకాన్ లిమిటెడ్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా 82వ స్థానంలో ఉన్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం..
# కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

# బట్టలు మార్చుకునే టైమ్ కూడా ఇవ్వరా..

అల్లు అర్జున్ అరెస్టుపై కేంద్రమంత్రి ఆగ్రహం



హైదరాబాద్: సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టుపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. జాతీయ అవార్డు గ్రహిత అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన తీరు సరైనది కాదని మండిపడ్డారు. నేరుగా బెడ్‌రూంలోకి వచ్చి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. బట్టలు కూడా మార్చుకోనివ్వకుండా అరెస్టు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ భారత సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని బండి సంజయ్ తెలిపారు. అలాంటి వ్యక్తితో కాస్త మర్యాదగా వ్యవహరించాల్సిందని అభిప్రాయపడ్డారు. సంధ్య థియేటర్‌లో తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందడం నిజంగా విచారకరమని తెలిపారు. కానీ ఆ తొక్కిసలాట పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని ఆరోపించారు. పుష్ప ది రైజ్ ఘన విజయం తర్వాత పుష్ప 2కి విపరీతమైన క్రేజ్ వచ్చిందని.. ఆ సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయని బండి సంజయ్ తెలిపారు. అలాంటి సమయంలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు సరైన ఏర్పాట్లు చేయకపోవడం నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈ ఘటనలో అల్లు అర్జున్‌ను నేరస్తుడిగా చూడొద్దని.. ఆయనకు కనీస గౌరవం ఇవ్వాలని హితవు పలికారు. తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన కేసులో అల్లు అర్జున్‌ను ఇవాళ మధ్యాహ్నం చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా సుమారు రెండు గంటల పాటు అల్లు అర్జున్‌ను పోలీసులు విచారించారు. బన్నీ నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం చిక్కడపల్లి పీఎస్ నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించారు. దీని తర్వాత నాంపల్లి కోర్టుకు తీసుకెళ్లారు. కాగా, అల్లు అర్జున్ అంశంలో చట్ట ప్రకారం ఫాలో అవుతున్నామని పోలీసులు తెలిపారు.

## ప్రియాంకాగాంధీ తొలి స్పీచ్ ఎక్సలెంట్ : సోనియాగాంధీ



ఢిల్లీ: లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ చేసిన తొలి ప్రసంగాన్ని ఆమె తల్లి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ మెచ్చుకున్నారు. పార్లమెంట్ నుంచి బయటకు వెళుతున్న సోనియాగాంధీని.. ప్రియాంకాగాంధీ ప్రసంగంపై మీ అభిప్రాయం ఏమిటని మీడియా ప్రశ్నించగా.. ఆమె 'ఎక్సలెంట్' అని స్పందించారు. ఆ తర్వాత తన కారెక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఇటీవల ఎంపీగా గెలిచిన ప్రియాంకాగాంధీ.. లోక్‌సభలో తొలిసారి ప్రసంగించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ఆమె ఘాటు విమర్శలు చేశారు. దేశ పౌరులకు రక్షణ కవచం లాంటి రాజ్యాంగాన్ని బద్ధలు కొట్టేందుకు గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని విమర్శించారు. కులగణన విషయంలో ప్రభుత్వ తీరుపై కూడా ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. కులగణనపై ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తరచూ మాజీ ప్రధాని నెహ్రూ పేరెత్తడంపై కూడా ప్రియాంకాగాంధీ స్పందించారు. దేశానికి సంబంధించిన ప్రతి విషయానికి నెహ్రూనే బాధ్యులా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పవన్ మాటను జీవితంలో మర్చిపోలేను




వికసిత భారత్-2047 కార్యాచరణను ప్రధాని మోదీ రూపొందించారు. ఆ మేరకు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు పోతున్నారు. అందులో భాగంగానే మనం ఈ రోజు స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువచ్చాం. మోదీ, మనందరి ఆలోచన భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ గా ఉండాలి. ఈ క్రమంలో... ఏపీతో పాటు తెలుగుజాతి కూడా ప్రపంచంలో నెంబర్ వన్ గా ఉండాలనేది మా సంకల్పం. నేను గానీ, పవన్ కల్యాణ్ గానీ కోరుకునేది అదే. ఇవాళ మన తలసరి ఆదాయం 3 వేల డాలర్ల కంటే తక్కువ. 2047 నాటికి 42 వేల డాలర్లు తలసరి ఆదాయం లభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పవన్ కల్యాణ్ చెప్పినట్టు... ఇంతకుముందు హైదరాబాద్, సికింద్రాబాద్ రెండే నగరాలు ఉండేవి. హైదరాబాద్ నగరం పశ్చిమ ప్రాంతానికి వెళితే ఎక్కడ చూసినా రాళ్లు, గుట్టలే ఉండేవి. ఆ గుట్టల్లో నేను భవిష్యత్ నగరాన్ని చూశాను. ఆ మేరకు 25 సంవత్సరాల్లో ప్రపంచస్థాయిన నగరం అవుతుందని భావించి, ఆ దిశగా రూపకల్పన చేశామంటే అదీ ఆనాటి విజన్ ప్రభావం. పవన్ కల్యాణ్ ఎప్పుడూ అంటుంటారు... సార్, మేమందరం అక్కడ రాళ్లు చూశాం... మీరు మాత్రం ఒక విజన్ చూశారు అని. అవును... ఆ రోజు అందులోనే నేను ఒక సింగపూర్ చూశాను, ఒక దుబాయ్ ని చూశాను, న్యూయార్క్ సిటీని చూశాను. అలాంటి నగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేం అని భావించి, అంచెలంచెలుగా అభివృద్ధి చేశాం. ఇవాళ హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం లభించే రాష్ట్రంగా ఉందని గర్వంగా చెప్పగలుగుతున్నాం. మేం ఆనాడు వేసిన పునాదే అందుకు కారణం" అని చంద్రబాబు వివరించారు.

## చంద్రబాబుకు ఇదంతా అవసరమా అనిపిస్తుంది: పవన్ కల్యాణ్

విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట్ పై సంతకం చేసిన అనంతరం పవన్ ప్రసంగించారు. రాష్ట్రాన్ని ముందుకు నడిపించే ఈ స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ విడుదల కార్యక్రమంలో భాగస్వామం కావడం తనకెంతో ఆనందం కలిగిస్తోందని పవన్ అన్నారు. యువకుడిగా ఉన్నప్పుడు ఎంతో సాధించాలని ఉండేదని, చాలా నేర్చుకోవాలనిపించేదని తెలిపారు. ఒక పది ఇరవై ఏళ్ల తర్వాత నువ్వు ఎలా ఉండాలనేది ముందుగా రాసిపెట్టుకోవాలని ఓ పుస్తకంలో చూశానని పవన్ వెల్లడించారు. ఒక పెద్ద నటుడ్ని అవ్వాలనో, బిజినెస్ మేన్ అవ్వాలనో, డాక్టర్ అవ్వాలనో రాసుకున్నప్పుడు చాలా హాస్యాస్పదంగా అనిపిస్తుంది... కానీ అది ఒక దిక్సూచి అని పేర్కొన్నారు. "చంద్రబాబు విజన్-2020 అన్నప్పుడు మాదాపూర్ లో మేం చూసింది రాళ్లు గుట్టలే. కానీ చంద్రబాబు సైబర్ సిటీని చూశారు. తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలు గుర్తు లేకపోవచ్చు కానీ... ఆ నిర్మాణం గుర్తుండిపోతుంది. అలాంటిదే సైబర్ సిటీ కూడా. ఈ రోజున ఇన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తోన్న సైబర్ సిటీకి రూపకర్త చంద్రబాబే. ఇవాళ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరిస్తున్నప్పుడు మనసుకు చాలా తృప్తిగా అనిపించింది. కోట్ల మంది ప్రజలకు బలం ఇవ్వడానికి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది బాటలు పరుస్తుంది. వ్యక్తి వ్యవస్థను నిర్మిస్తే... ఆ తర్వాత వ్యవస్థ వ్యక్తులను తయారుచేస్తుంది. చంద్రబాబు సుదీర్ఘ అనుభవం, నాయకత్వ సామర్థ్యం అమోఘమైనవి. నిద్రాహారాలు లేకుండా ఆయన పడే తపన చూస్తుంటే... ఆయనకు ఇదంతా అవసరమా అని చాలామందికి అనిపిస్తుంటుంది. ఓవైపు నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న పార్టీని నడిపించాలి... పార్టీ వ్యక్తుల్లో ఆశలు ఉంటాయి... వాటిని పరిగణనలోకి తీసుకోవాలి... మరోవైపు తన కుటుంబాన్నే కాకుండా ఐదు కోట్ల మంది ప్రజలు తన కుటుంబంలా చూసుకోవాలి... వారి అవసరాలు తీర్చాలి... ఇంకో వైపు రాజకీయ ప్రత్యర్థులు చేసే దాడులు తట్టుకోవాలి... ఇవన్నీ ఎదుర్కొంటూ నిలబడడం చంద్రబాబు ప్రత్యేకత. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత భారత్ గురించి ఆలోచిస్తుంటారు... దాన్లో విజన్-2047 కూడా ఓ అంతర్భాగం. ఒక వ్యక్తి కంటే కల... కోట్లాది మంది కలగంటే అది ఒక పరిపూర్ణ సంకల్పం... అదే మన స్వర్ణాంధ్ర విజన్-2047" అని పవన్ కల్యాణ్ వివరించారు.త

# క్రెడిట్ కోసం చంద్రబాబు, స్టాలిన్ మధ్య పోరు!



అమరావతి: గుకేశ్ దొమ్మరాజు.. ఇప్పుడీ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతోంది. వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచిన గుకేశ్.. 18 ఏళ్ల అతి పిన్న వయసులోనే ఆ ఘనత సాధించిన రికార్డును తన పేరున రాసుకున్నాడు. క్రీడా, రాజకీయ రంగాల ప్రముఖుల నుంచి గుకేశ్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. అదే సమయంలో అతడు తెలుగువాడా? తమిళియనా? అన్న చర్చ మొదలైంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఎవరికి వారే అతడు తమ వాడని చెప్పుకోవడమే అందుకు కారణం. గుకేశ్ టైటిల్ సాధించగానే ఎక్స్ వేదికగా స్టాలిన్ స్పందిస్తూ.. గుకేశ్ అద్భుత విజయాన్ని ప్రశంసించారు. మరో చాంపియన్‌ను తయారు చేయడం ద్వారా ప్రపంచ చెస్ క్యాపిటల్‌గా చెన్నై తన స్థానాన్ని నిలబెట్టుకుందని పేర్కొన్నారు. గుకేశ్‌ను చూసి తమిళనాడు గర్విస్తోందంటూ అతడి మెడలో బంగారు పతకం వేస్తున్న పాత ఫొటోను పంచుకున్నారు. స్టాలిన్ సాయంత్రం 7.25 గంటల సమయంలో ఎక్స్‌లో స్పందించగా ఆ తర్వాత రెండు నిమిషాలకే చంద్రబాబు కూడా స్పందించారు. 'మా సొంత తెలుగు బిడ్డకు హృదయపూర్వక అభినందనలు" అని రాసుకొచ్చారు. 18 ఏళ్ల వయసులోనే ఇండియన్ గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించిన గుకేశ్‌కు అభినందనలు అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ అద్వితీయ విజయాన్ని దేశం మొత్తం సెలబ్రేట్ చేసుకుంటోందని తెలిపారు.

### ఇంతకీ గుకేశ్ ఎవరు?


గుకేశ్‌లో తెలుగు మూలాలు ఉన్నప్పటికీ అతడు పుట్టింది, పెరిగిందీ చెన్నైలోనే. తల్లిదండ్రులిద్దరూ మెడికల్ ప్రొఫెషనల్సే. చంద్రబాబు, స్టాలిన్ పోస్టుల తర్వాత గుకేశ్ తెలుగువాడా? తమిళనాడుకు చెందినవాడా? అన్న చర్చ సోషల్ మీడియాలోనూ జోరుగా సాగుతోంది. గుకేశ్‌కు తమిళనాడు ప్రభుత్వం ఆర్థికంగా సాయం అందించిన విషయాన్ని చాలామంది గుర్తుచేశారు. ఈ చెస్ స్టార్‌కు స్టాలిన్ ప్రభుత్వం ఏప్రిల్‌లో రూ. 75 లక్షలు సాయం చేసినప్పటి స్క్రీన్ షాట్లను పంచుకుంటున్నారు. తెలుగు గ్రాండ్ మాస్టర్ అయిన గుకేశ్ దొమ్మరాజు కెరియర్‌కు తమిళనాడు ప్రభుత్వం అండగా నిలిచిందని, ఇప్పుడతడు తమవాడేనని తెలుగు రాష్ట్రాలు చెప్పుకోవడం ప్రారంభించాలని ఓ యూజర్ ఎద్దేవా చేశాడు. గుకేశ్ విషయంలో తమిళనాడు వాదనను ఎక్కువమంది యూజర్లు సమర్థిస్తున్నారు. తమిళనాడు చెస్ సంస్కృతి, మౌలిక సదుపాయాలు అతడి విజయానికి కీలకంగా నిలిచాయని మరో యూజర్ పేర్కొన్నాడు. ఇప్పుడు మరో రాష్ట్రం ఆ క్రెడిట్‌ను కొట్టేయాలని చూస్తోందని విమర్శించాడు. నిజానికి అతడు ఏ రాష్ట్రం వాడన్నది ముఖ్యం కాదని, అతడు భారతీయుడని మరో యూజర్ పేర్కొన్నాడు. దేశంలోని ఏదో ఒక రాష్ట్రంలో అతడి పూర్వీకులు, కులాన్ని కనుగొనడం హాస్యాస్పదంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు.

## దేశ ఐక్యతకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్.. లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించిన రాజ్‌నాథ్ సింగ్

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి నైతిక దిక్సూచి అని, ప్రతి వ్యక్తికి బలమైన గుర్తింపును అందిస్తుందని పేర్కొన్నారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వనున్నారు.

## 2025లో పెను యుద్ధాలు.. భయపెడుతున్న బాబా వంగా జోస్యాలు ఇవే!



ఢిల్లీ: 'బాబా వంగా'గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన వాంజెలియా పాండేవా గుష్టెరోవా అనే బల్గేరియా అంధ ఆధ్యాత్మికవేత్త గురించి అందరికీ తెలిసిందే. ఆమె చెప్పే జోస్యాలు నిజమవుతాయనే భావన ఇందుకు కారణంగా ఉంది. కాగా, మరికొన్ని రోజుల్లోనే ఆరంభమవనున్న నూతన సంవత్సరం 2025కి సంబంధించి బాబా వంగా చెప్పిన జోస్యాలు చర్చనీయాంశంగా మారాయి. అంతర్జాతీయంగా అశాంతిని రాజేసేవి, విధ్వంసాలకు మూలమయ్యే అంచనాలు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.

ఐరోపా విధ్వంసం..

పశ్చిమ దేశాల్లో యుద్ధం పుడుతుందని, పెను విధ్వంసం జరుగుతుందని బాబా వంగా అంచనా వేశారు. "సిరియా పతనం ముగిసిన వెంటనే పశ్చిమ, తూర్పు దేశాల మధ్య భారీ యుద్ధం ఉండొచ్చు. వసంతకాలంలో యుద్ధం ఆరంభమవుతుంది. మూడవ ప్రపంచ యుద్ధం ఉంటుంది. తూర్పులో మొదలయ్యే యుద్ధం పశ్చిమాన్ని నాశనం చేస్తుంది" అని బాబా వంగా జోస్యం చెప్పినట్టు 'డైలీ స్టార్' కథనం పేర్కొంది. సిరియా విజేత కాళ్ల మీద పడుతుందని, అయితే ఒక్కరు కాదని పేర్కొంది.

మరికొన్ని జోస్యాలు ఇవే

2025లో గ్రహాంతర వాసులతో మానవులకు కాంటాక్ట్ ఏర్పడవచ్చని బాగా వంగా అంచనా వేశారు. ఈ పరిణామం బహుశా ప్రపంచ సంక్షోభానికి లేదా అంతానికి దారి తీయవచ్చని హెచ్చరించారు. కాగా, గ్రహాంతర వాసులకు సంబంధించిన అన్ని ఫైల్స్‌ను విడుదల చేస్తానంటూ డొనాల్డ్ ట్రంప్ వాగ్దానం చేసిన నేపథ్యంలో ఈ జోస్యానికి ప్రాధాన్యత ఏర్పడింది.

ఇక 2025 చివరి నాటికి టెలీపతి అందుబాటులో వస్తుందని, మనుషులు నేరుగా మెదడు నుంచి మెదడు మధ్య సంభాషణ జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని బాగా వంగా పేర్కొన్నారు. అంతేకాదు 2025లో ముఖ్యమైన శాస్త్రీయ ఆవిష్కరణలు ఉంటాయని పేర్కొన్నారు. టెలీపతితో పాటు నానోటెక్నాలజీలో పురోగతి ఉంటుందని పేర్కొంది. అయితే సాంకేతికతలను దుర్వినియోగం చేస్తే దుష్పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# రాజ్యాంగం విధ్వంసానికి వాళ్లు చేయని ప్రయత్నం లేదు..

మొదటి పేజి తరువాయి

కులగణన విషయంలో కేంద్ర సర్కారు అనుసరిస్తున్న వైఖరిపై కూడా ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. కుల చేపట్టాలంటే గతంలో ఎందుకు చేయలేదని పాలకులు ప్రశ్నిస్తున్నారని, ప్రస్తుతం గురించి అడుగుతుంటే గతం సంగతి దేనికని ఆమె ప్రశ్నించారు. ప్రతిదానికి ప్రభుత్వం నెహ్రూ హయాం గురించి మాట్లాడుతోందని, నెహ్రూ టైమ్‌లో అదెందుకు చేయలేదు, నెహ్రూ టైమ్‌లో ఇదెందుకు చేయలేదు అంటున్నారని, అధికారంలో లేకున్నా, బతికి లేకున్నా దేశం పూర్తి బాధ్యత నెహ్రూదేనా..? అని ప్రియాంకాగాంధీ కేంద్ర సర్కారును నిలదీశారు. 'ప్రతిదానికి నెహ్రూ పేరు ఎత్తేవాళ్లు.. దేశం కోసం వాళ్లు ఏం చేస్తున్నారో చెప్పగలరా..?' అని ప్రశ్నించారు.

# అరవింద్ కేజ్రీవాల్‌పై కాంగ్రెస్ తరఫున మాజీ సీఎం కొడుకు పోటీ!



ఢిల్లీ: వచ్చే ఏడాది ఆరంభంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక మిగిలింది తక్కువ సమయమే కావడంతో పార్టీలన్నీ ముమ్మర కసరత్తులు మొదలుపెట్టాయి. ప్రత్యేకించి అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించాయి. ఇందులో భాగంగా అన్ని పార్టీల కంటే ముందుగా కాంగ్రెస్ గురువారం 21 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది. మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై మాజీ సీఎం షీలా దీక్షిత్ కొడుకు సందీప్ దీక్షిత్‌ను బరిలోకి దింపింది. గతంలో ఎంపీగా పనిచేసిన సందీప్... న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజవర్గంలో కేజ్రీవాల్‌తో తలపడనున్నారు. ఈ స్థానంలో కేజ్రీవాల్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు ఇక బద్లీ స్థానం నుంచి ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్, బల్లిమారన్ నుంచి ఢిల్లీ మాజీ మంత్రి హరూన్ యూసుఫ్, పట్‌పర్‌గంజ్ నుంచి ఢిల్లీ కాంగ్రెస్ మాజీ చీఫ్ చౌదరి అనిల్ కుమార్, వజీర్‌పూర్ నుంచి జాతీయ అధికార ప్రతినిధి రాగిణి నాయక్, ద్వారకా సీటు నుంచి ఆదర్శ్ శాస్త్రి పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు 21 మంది అభ్యర్థుల పేర్లకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం గురువారం ఆమోదం తెలిపింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన జరిగిన పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఈసీ సభ్యులు అంబికా సోనీ, సల్మాన్ ఖుర్షీద్, టీఎస్ సింగ్ డియో, తదితరులు పాల్గొన్నారు. ఆ వెంటనే పార్టీ నాయకత్వం జాబితాను విడుదల చేసింది.

## ధాన్యం కొనుగోలు చేయండి...

**బస్తాలు లేక వారాల తరబడి ఎదురు చూస్తున్న రైతులు.**

**వర్షంవస్తే ధాన్యం తడిచిపోయే ప్రమాదం.**

**ఎం.పి.పి.కారం లక్ష్మి....**



వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటి శుభోదయ): వి.ఆర్.పురం,మండలం పరిధిలోని జల్లివారిగూడెం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో స్థానిక రైతులు తెచ్చినటువంటి వరి ధాన్యాన్ని గత 15 రోజుల నుండి బస్తాలు లేవనే పేరుతో కొనుగోలు చేయకుండా వదిలివేయడం దారుణమని ఎం.పి.పి, కారం లక్ష్మి,ఆరోపించారు.శుక్రవారం ములకనపల్లి, గ్రామపంచాయతీ లోపరిశీలించారు. జల్లివారిగూడెంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి,ఈసందర్భంగా అక్కడ ఉన్న రైతులు ఎం.పి.పి,కారం లక్ష్మి తో మాట్లాడుతూ! గత 15 రోజుల క్రితం నుండి బస్తాల కోసం ఎదురుచూస్తూ ధాన్యాన్ని బరకాల్లో పోసుకొనికూర్చున్నామని, నేటి వరకు బస్తాలు లేకపోవడం వలన ధాన్యం సేకరించ డంలేదని వర్షంవస్తే దాన్యం మొత్తం తడిసిపోయే ప్రమాదం ఉందని వాపోయారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బస్తాలు తెప్పించి రైతుల ధాన్యాన్ని సేకరించాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సి.పి.ఎం, పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఎం.పి.టి.సి,పూనెం ప్రదీప్ కుమార్, నాయకులు సోయం చినబాబు,పోడియం శ్రీరామ్ మూర్తి,గుండెపూడి లక్ష్మణరావు, జల్లి.సత్యనారాయణ,జల్లి రాజు,తమ్మయ్య,కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసిన ప్రేమావతి పేట్ గ్రామ ప్రజలు



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ ): జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షుడు శ్రీ గోల్కొండ రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యములో పెద్ద ఎత్తున మహిళలు ఎమ్మెల్యే ని కలిసి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆల్దాస్ జానయ్య మరియు యూనివర్సిటీ అధికారులు ప్రజలు వినియోగించే రోడ్డును అక్రమంగా అడ్డగోడ నిర్మించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న విషయం శాసనసభ్యులు కి విన్నవించడం జరిగింది,ప్రేమావతి పేట్ గ్రామం నుండి యూనివర్సిటీకి వెళ్లే రోడ్డుకు అడ్డంగా గోడ కట్టిన యూనివర్సిటీ అధికారుల తీరుకు నిరసనగా గౌరవ శాసనసభ్యులు అయిన శ్రీ ప్రకాష్ గౌడ్ గారిని కలిసి తమకు జరుగుతున్న ఇబ్బందులను వివరించిన గ్రామ మహిళలు,ఎన్నో ఏండ్ల నుండి తమకు రాకపోకల కోసం ఉన్న రోడ్డును ప్రస్తుతం నూతనంగా వచ్చిన వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య ప్రజలకు ఇబ్బందులు కలిగేల రోడ్డుకు అడ్డంగా గోడ కట్టడం కోసం తీసుకున్న నిర్ణయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆయనకు మహిళలు విన్నవించడం జరిగింది,అయితే మహిళల బాధలు విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి వి.సి జానయ్య గారితో త్వరలో గ్రామస్థులను కూర్చోబెట్టి మాట్లాడి రోడ్డును తెరిపిస్త అని మాట ఇవ్వడం జరిగింది, అందుకు మహిళలు ఆయనకు ధన్యవాదాలు తెలియచేసారు ఎమ్మెల్యేని కలిసిన వారిలో డివిజన్ అధ్యక్షుడు నత్తి ధనుంజయ్, ఉపాధ్యక్షుడు మజ్జిగ నర్సింహా యాదవ్, టి. రవి ముదిరాజ్,మహిళా ఉపాధ్యక్షురాలు గోల్కొండ సునంద,బి.ఆర్.ఎస్ నాయకురాలు ఎడ్లకాడి సరస్వతి,మీసాల పెంటమ్మ, నడికూడ ఇందిర,కోరని శోభ,బండారి శివరాణి,సులోచన,ఆగపల్లి హేమలత,ఎరుకలి గాయత్రి, ఎరుకలి లావణ్య,ఎడ్లకాడి లలిత,మంకాల మహేశ్వరి, గోల్కొండ మంజుల,గోల్కొండ సుమిత్ర,కోరని లావణ్య,కవ్వగూడెం అనసూజ,అమృత,కాసారం లక్ష్మమ్మ,మంగళ్లారం దేవమ్మ, సి.సక్కుభాయ్, దానం అండాలు, డి.వసంత,ఎమ్.బాలమణి, ఎమ్.లత, ఆగపల్లి బాలమణి, లేవిరాజ్,ఉపేందర్, చంద్రశేఖర్,సుమన్,జనార్దన్, జగన్,నర్సింహా,ఉదయ్, ఖాసీం,నాని,సన్నీ,నవీన్, ప్రవీణ్,సత్తయ్య,వెంకీ, తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రత అందరి బాధ్యతగా ఉండాలి...





వి.ఆర్.పురం,ప్రతినిధి (నేటి శుభోదయ) డిసెంబర్13:-పరిశుభ్రత అందరి బాధ్యతగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఆశా వర్కర్ వరక జ్యోతి,అన్నారు.శుక్రవారం డ్రైడే ఫ్రైడే,పురస్కరించుకుని ఇంటి పరిసరాలను పరిశీలించి,నిల్వ నీటిని,కుండీలలోని నీటిని తీచి వేశారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు రాకుండా ఉండే అవకాశం ఉందని అన్నారు.ప్రతీ ఇంటికి వెళ్లి ఇంటి యజమానికి పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు.పై అధికారుల పర్యవేక్షణలో వారి ఆదేశాల మేరకు డ్రైడే,ఫ్రైడే,నిర్వహించడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ వెటకాని సుజాత, పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**నూతన పంచాయితీ భావనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల జారే**



దమ్మపేట ప్రతి నిది **(నేటి శుభోదయ):** స్థానిక మండల పరిధిలో గల అల్లిపల్లి గ్రామం లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటించారు ఈ సందర్భంగా అల్లిపల్లి గ్రామపంచాయతీ లో 20 లక్షల రూపాయల వ్యయం తో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతి భావనాన్ని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సత్యనారాయణపురం లో గ్రామస్తులు సహకారంతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. ఇటీవల ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో నిర్మించిన సీసీ రోడ్లను కల్వరిట్లను ప్రారంభించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ సీనియర్ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి,సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవలు స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# విజన్ 2047 స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా....

**ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానమే లక్ష్యంగా....**

**ప్రపంచస్తాయి విద్యేలక్ష్యంగా....**

**వ్యసాయాన్నిలాభాధాయకమైన!స్థిరమైన వృత్తే లక్ష్యంగా....**

వి.ఆర్.పురం ప్రతినిధి(నేటి శుభోదయ):-విజన్ 2047 స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా తెలుగు దేశం పార్టీ అడుగులువేస్తుందని,



తెలుగుదేశంపార్టీ వి.ఆర్.పురం,జడ్పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి,సూచన ప్రాయంగా,తన మనస్సులోని మాటను స్పష్టంగా వివరించారు.శుక్రవారం,విజయవాడలోని, ఇందిరా గాంధీ,స్టేడియంలో ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధ్యక్షతన విజన్ స్వర్ణాఆంధ్ర డాక్యుట్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా,జడ్పీ. టి.సి,వాళ్ళ రంగారెడ్డి, నేటి శుభోదయ,ప్రతినిధితో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమాన అభివృద్ధి దిశగా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విజన్ 2047 ఎంచుకొని ముందుకు వెళు_న్నారని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దెందుకు రాత్రింబగళ్ళు,కష్టపడుతున్నారని ఆయన అన్నారు.నీటి వనరుల పరిరక్షణ,ప్రకృతి సిద్ధమైన వ్యవసాయం,ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని లక్ష్యాన్ని చేరుకోవడానికి, కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రపంచ స్తాయి విద్య,అత్యధునిక నైపుణ్యాలతో యువత ఎదుగుదల ప్రోత్సహించడం,యువత ప్రపంచ వేదికపై రానించడం లక్ష్యంగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని,ఆదిశగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభాధాయకమైన,స్థిరమైన వృత్తిగా మార్చడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు తొలగించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ 1 గా నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నిర్విరామంగా పనిచేస్తున్నారని కితాబ్ ఇచ్చారు.యువతకు ఉపాధి, ఉద్యోగ, అవకాశాలు,చేతి వృత్తులవారికి,ప్రోత్సాహం వంటి అద్భుతమైన కార్యక్రమాలు జరిగి అందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు సూచేలా ప్రణాళికలు విజన్ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపాకల్పన చేశారని, ఆయన అన్నారు.ఈ అద్భుతమైన కార్యక్రమానికి,వి.ఆర్.పురం మండలం నుండి,ఉప సర్పంచ్ లక్ష్మణ రావు,వార్డు మెంబర్ వెంకట రమణ మూర్తి, బింగి విష్ణు మూర్తి,ప్రతినిధులుగా వచ్చారని ఆయన చెప్పారు.











## ఐయామ్‌ఫినోమ్ ఇండియాను విజయవంతంగా నిర్వహించిన ఫినోమ్

- ●ఏఐ, ఆటోమేషన్ మరియు టాలెంట్ ఎక్స్‌పీరియన్స్‌తో పని యొక్క భవిష్యత్తు పరివర్తన
- ●ప్రతిభ అనుభవాలను పరివర్తింపజేస్తున్న సీఎక్స్ఓలు, సీహెచ్ఆర్ఓలు, హెచ్ఆర్ నాయకుల కోసం భారతదేశ మొదటి ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్‌పీరియన్స్ కాన్ఫరెన్స్.
- ●ముఖ్యఅతిథి తెలంగాణ గౌరవనీయ ఐటీ, ఈ - సి పరిశ్రమలు - వాణిజ్య మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబుచే ప్రారంభం
- ●పద్మభూషణ్ అవార్డ్ గ్రహీత, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్, భారత క్రీడా దిగ్గజం అభినవ్ బింద్రా ప్రత్యేక కీలక ప్రసంగం



సాధనాల వీరేంద్ర**(నేటి శుభోదయ):** కూకట్పల్లి డిసెంబర్ 13, 2024: హైదరాబాద్, డిసెంబర్ 13, 2024: అంతర్జాతీయ ఏఐ కంపెనీ అయిన ఫినోమ్, హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో తన మొదటి ఐయామ్‌ఫినోమ్ ఇండియా సదస్సును ముగించింది. 500 మంది సీనియర్ హెచ్ ఆర్ నిపుణులు,




సిఎక్స్ఓలు, సిహెచ్ఆర్ఓలు మరియు ఆలోచనాపరులను ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఈ కార్య క్రమం మేధస్సు, ఆటోమేషన్, అనుభవం ద్వారా ప్రతిభావంతులను పొందడం, నిర్వహించడం యొక్క భవిష్యత్తును పునర్నిర్వచించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. పని ఆకృతిని మార్చిన అత్యాధునిక ఏఐ, ఆటోమేషన్‌పై ఈ సదస్సులో చర్చ జరిగింది. డిజిటల్ పరివర్తన యుగం లో వేగంగా నియమించుకోవడానికి, మెరుగ్గా అభివృద్ధి చెందడానికి, ఎక్కువ కాలం ఉద్యోగులను నిలబెట్టుకునేందు కు ఫెనామ్ ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్ ఆయా సంస్థలను ఎలా శక్తివంతం చేస్తుందో విశ్లేషిం చింది. తెలంగాణ గౌరవనీయ ఐటీ, ఈ - సి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి.శ్రీధర్ బాబు ఈ సదస్సును ప్రారంభించా రు. భారతదేశ శ్రామికశక్తి ల్యాండ్‌స్కేప్‌ను రూపొందించడంలో ఏఐ, ఆటోమేషన్ కీలక పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, " "రాబోయే దశాబ్దంలో తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. ఈ మార్పు ముఖ్యముగా ఏఐ డ్రైవర్లు, సెమీకండక్టర్స్ మరియు క్వాంటం కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై బలమైన దృష్టిని కలిగి ఉంటాయి. ఈ వృద్ధికి మద్దతుగా, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ వంటి కార్యక్రమాల ద్వారా మేము టాలెంట్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించాము. మా వర్క్‌ఫోర్స్ శిక్షణ పొంది భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలని మేము కోరుకుంటున్నాము. ఐయామ్‌ఫినోమ్ ఇండియా వంటి సంచలనాత్మక కార్యక్రమాన్ని నిర్వహించడం తెలంగాణకు గర్వకారణం. భారతదేశ ఆర్థిక ఆశయాలకు అను గుణంగా నైపుణ్యం కలిగిన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని రూపొందించడంలో ఏఐ ఆధారిత వినూత్నత ప్రధానమైనది. హైదరాబాద్‌కు చెందిన యునికార్న్ అయిన ఫెనామ్ వంటి సంస్థలు మరింత అనుసంధానించబడిన కార్యాలయా లను నిర్మించడానికి సంస్థలకు సాధికారత కల్పించడంలో ఫినోమ్ వంటి సంస్థలు కీలకమైనవి" అని అన్నారు.

### ఐయామ్‌ఫినోమ్ ఇండియా ముఖ్యాంశాలు

వృద్ధిని పెంచేవిగా ఏఐ, ఆటోమేషన్: ఫినోమ్ సీఈఓ, సహ-వ్యవస్థాపకుడు మహే బాయిరెడ్డి మాట్లాడుతూ ఒక బిలియన్ మందికి సరైన పనిని కనుగొనడంలో సహాయపడే ఫినోమ్ లక్ష్యం ప్రపంచవ్యాప్తంగా హెచ్ ఆర్‌ని ఎలా మారుస్తుందో నొక్కిచెప్పారు. "భారతదేశం అంతర్జాతీయ శ్రామికశక్తి వినూత్నతలో ఒక పవర్ హౌస్. ఐయామ్ ఫినోమ్ ఇండియాతో, మేం ఏఐ యొక్క సామర్థ్యాన్ని మాత్రమే ప్రదర్శించడం లేదు- ఉత్పాదకతను వెలికి తీయడానికి, అర్థవంతమైన వ్యాపార ఫలితాలను అందించడానికి హెచ్ఆర్ నాయకుల కోసం పరివర్తనాత్మక పర్యావరణ వ్యవస్థను మేం సృష్టిస్తున్నాం. పని భవిష్యత్తు ఇక్కడ, మేధస్సు, ఆటోమేషన్, అనుభవంతో ఆధా రితం" అని ఆయన అన్నారు.

థాట్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్: ఏఐ, టాలెంట్ మేనేజ్‌మెంట్ కలయికను చాటిచెబుతూ ఫినోమ్ సహ వ్యవస్థాపకు డు, ప్రెసిడెంట్, సీఓఓ హరి బాయిరెడ్డి ఇలా అన్నారు: "అసాధారణమైన ప్రతిభ అనుభవాలు కేవలం పోటీ ప్రయోజనం కాదుబీ ఆధునిక వ్యాపారంలో మనుగడ కోసం అవి చాలా అవసరం. వర్క్‌ఫోర్స్ ఉత్పాదకతను వెలికి తీయడానికి, వినూత్నతలను పెంపొందించడానికి ఫెనామ్ భారతీయ సంస్థలతో భాగస్వామి కావడం గర్వంగా ఉంది."

ఎంటర్‌ప్రైజ్ సక్సెస్‌పై ప్రత్యేక స్పాట్‌లైట్స్: ప్రముఖ సంస్థల నుండి సీఎక్స్ఓలు ప్రతిభావంతులను పొందడం, నిర్వహణలో ఏఐ, ఆటోమేషన్ ప్రభావవంతమైన ఫలితాలను ఎలా అందించగలవో తెలియజేశారు.


టెక్నాలజీ ప్రదర్శనలు, నెట్‌వర్కింగ్: హెచ్ఆర్ లీడర్‌లకు నెట్‌వర్క్ పెంచుకోడానికి, సవాళ్లను పంచుకోవడానికి, భారతదేశ డైనమిక్ వర్క్‌ఫోర్స్ అవసరాలకు అనుగుణంగా పరిష్కారాలను అన్వేషించడానికి సాటిలేని అవకా శాలను ఈ సదస్సు అందించింది. ఉత్పాదకత, వ్యక్తిగతీకరించిన ఉద్యోగుల పెరుగుదల, హెచ్ఆర్ టెక్ కన్సాలిడే షన్‌పై ప్యానెల్స్ హెచ్ఆర్, టెక్ లీడర్‌ల మధ్య ఆకర్షణీయమైన చర్చలకు దారితీశాయి. పాల్గొనేవారు ఫినోమ్ యొక్క ఏఐ ఆధారిత పరిష్కారాలను ప్రత్యక్షంగా అనుభవించారు. ప్రతిభావంతులను పొందడం, అభివృద్ధి చేయడం, నిలబెట్టుకోడాన్ని ఆప్టిమైజ్ చేసే మార్గాలను కనుగొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశ శ్రామిక శక్తి సవాళ్లను సహకరించడానికి, పరిష్కరించడానికి హెచ్ఆర్ నాయకులకు ఒక వేదికను అందించింది.

స్ఫూర్తికి వేదిక: ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్, భారతీయ క్రీడా దిగ్గజం అభినవ్ బింద్రా చేసిన ప్రత్యేక కీలక ప్రసంగంతో ఈ కార్యక్రమం ముగిసింది. మానసిక స్థితిస్థాపకత శక్తి, తనను తాను గుర్తించడం, తరువాతి తరం క్రీడా ఛాంపి యన్‌లకు సాధికారత కల్పించడంపై తన దృక్పథాలను పంచుకున్నారు. హాజరైనవారు "లేక్ మ్యాన్ ఆఫ్ ఇండి యా" ఆనంద్ మల్లిగవాడ్ నుండి కూడా ప్రేరణ పొందారు. సుస్థిరదాయక విధానాలు, సమాజ ఆధారిత ప్రభా వాన్ని ఆయన నొక్కి చెప్పారు.

టాలెంట్ ఎక్స్‌పీరియన్స్ అవార్డ్స్: టాలెంట్ అనుభవాలను మెరుగుపరచడానికి ఏఐ, ఆటోమేషన్‌ను ఉప యోగించి రాణిస్తున్న భారతదేశానికి చెందిన సంస్థల వేడుకలతో కార్యక్రమం ముగిసింది. ఫెనోమ్ ప్లాట్‌ఫామ్ పని చేసే విధానాన్ని చూడటానికి, ఇక్కడ డెమోని బుక్ చేయండి.

## రాజ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



మంథని, డిసెంబర్ -13**(నేటి శుభోదయ):** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో కన్నం రాజ్ కుమార్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. అయన వెంట తగరం శంకర్ లాల్, ఏగోలపు శంకర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయాలి

## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట ప్రతి నిది**(నేటి శుభోదయ):** స్థానిక మండల పరిధి లో గల ఆర్లపెంట గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే విధానాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా జరగాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించటం ప్రభుత్వ లక్ష్యమని ఆ లక్ష్యం నెరవేరాలంటే ప్రతిఒక్కరి సమాచారం జాగ్రత్తగా సేకరించాలన్నారు అర్హులైన ఏ ఒక్కరికీ నష్టం జరగొద్దన్నారు

## సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా : కూనంనేని



కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం(**నేటి శుభోదయ**): విద్యాశాఖలో సమగ్ర శిక్షా అభియాన్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను -వెంటనే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగీకరించిన న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి జాప్యమెందుకని ఆయన ప్రశ్నించారు. కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న సిఆర్పి ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులకు కూనంనేని సాంబశివరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులకు -వర్తించే అన్ని సెలవులను కస్తూర్భా బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు -వర్తింపజేయాలని బోధన, బోధనేతర సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు వారం రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఉద్యోగులతో చర్చించి -సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కూనంనేని సూచించారు సమగ్ర శిక్షా అభియాన్, కస్తూర్భా బాలిక -విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలపై శాసనసభలో ప్రస్తావిస్తానని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సాంబశివరావు హామీ ఇచ్చారు. సమగ్ర శిక్షా అభియాన్, కస్తూర్భా ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మాజీ ఎంఎల్సి పూల రవీందర్, పిఆర్టియు నాయకులు యలమద్ది -వెంకటేశ్వరరావు (వైవి) మద్దతు పలికారు. వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం(**నేటి శుభోదయ**): ఖమ్మం అసెంబ్లీ పరిధిలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందే విధంగా అధికారులు, మంత్రి చర్యలు తీసుకోవాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం అర్బన్ సిపిఎంపార్టీ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పరిపాలన కాలంలో నిజాయితీగా ఇండ్లు స్థలాలు లేని వారికి న్యాయం జరగలేదు అని, ఇప్పుడు కొత్త కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా అర్హులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు పేరుతో 10 సంవత్సరాలు కాలయాపన చేశారని, ఖమ్మం అసెంబ్లీ పరిధిలో 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి చివరికి 3 వేల ఇళ్లు ఇవ్వలేదు అని ఆరోపించారు. ఇప్పుడు ఖమ్మం పరిదిలో 20 వేల మంది ఇండ్లు స్థలాలు లేని వారు వున్నారు అని, సర్వే చేస్తే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది అని తెలిపారు. రఘునాథ్ పాలెం లో ఇండ్లు స్థలాలు ఇస్తామని చెప్పి చివరికి ఆ స్థలాలు కోర్టు పరిధిలో వున్నాయి అని చెప్పి అధికారులు చేతులు దులుపుకున్నారు అని విమర్శించారు. ఇప్పుడు వెంటనే ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఐదు లక్షల పథకం పకడ్బందీగా సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని, రాజకీయాలకు అతీతంగా పేదలకు ఈ పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమాజంలో జిల్లా నాయకులు %ాఖ% మీరా సాహిబ్, మండల కార్యదర్శి బి ఉపేంద్ర, నాయకులు గోవిందా, నాగేశ్వరరావు, మధు, శ్రీనివాసురావు తదితరులు పాల్గొన్నారు

### రామగుండం, ఎన్టిపిసి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అలరించిన సైన్స్ ఫెయిర్**

**విద్యార్థులకు పౌష్టికాహారమైన ఆహారాన్ని అందించాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని / పెద్దపల్లి , చేరాలరవీందర్ డిసెంబర్-13, (**నేటి శుభోదయ**): ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ఎన్టిపిసి





లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,.... సైన్స్ ఫెయిర్ లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారం భోజనంగా అందించాలని, ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలులేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన వినోదం ఉండాలని, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, పర్యాటక ప్రాంతాల చదవాల్సిన వంటి కార్యక్రమాలను ప్లాన్ చేయడం చాలా మంచిదని కలెక్టర్ తెలిపారు. అనంతరం రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ , విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# వేదాద్రి గుట్ట పై శ్రీనివాస్ యాదవ్ రాజాశ్యామల హోమం


**ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని దీవించిన వేద పండితులు**

**ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో ఉండాలి -జైపాల్ యాదవ్**




**(నేటి శుభోదయ):** ప్రతినిధి తలకొండపల్లి: రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం వేదాద్రి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,




తలకొండపల్లి మండల మాజీ ఎంపీ పి పి సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులు రాజాశ్యామల హోమం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు కురుక జయపాల్ యాదవ్ హాజరై రాజాశ్యామల హోమం లో పాల్గొన్నారు.వేద పండితులు యాదగిరి నరసింహ శాస్త్రి, శ్రీనివాసమూర్తి,మురళి శర్మ, వేద పండితులచే వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారికీ ప్రత్యేకంగా అభిషేకం చేసి, రాజాశ్యామల హోమం సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులతో జరిపించడం జరిగింది.వేద పండితులు మాట్లాడుతు రాజాశ్యామల హోమం చేసిన వారికీ రాజ్యాధికారం, విద్యా, ఆర్థిక లాభాలు, మనశ్శాంతి, తదితర ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని,రాజాశ్యామల హోమం అంటే రాజమాతంగి- శ్యామల- లఘు శ్యామల- సుముఖీ దేవి - నీలా సరస్వతి-ఉచిష్ఠచండాలని-చరిత్ర సూత్రాలు,మంత్రాల సాధన రహస్యాలతో చేసేదేరాజాశ్యామల హోమము అని తెలిపారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతు రాజాశ్యామల హోమము చెయ్యడానికి వేద పండితులందరూ దేవాలయ ప్రాంగణంలో అమ్మవారిని అలంకరించిన విధానం భక్తి పరవశంతో వచ్చిన భక్తులందరినీ ఆకట్టుకుంది.రాజాశ్యామల హోమనికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు మీ అందరిపై ఉండి సకల సంపద కలగాలని కోరుకుంటున్నారని, శనివారం రోజు ఈ దేవాలయంలో శ్రీ సత్యనారాయణ వ్రతం చేయడం జరుగుతుంది. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని ఆ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులు,వేద పండితులు యాదగిరి నరసింహయ్య శాస్త్రి, శ్రీనివాసమూర్తి, మురళి శర్మ,శరత్చంద్ర శర్మ,పిఏసిఎస్ వైస్ చెర్మన్ కూన రవికుమార్,మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసి అంబాజీ,మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,వెంకయ్య,లింగం,విష్ణు వర్ధన్,వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్,భాస్కర్,శ్రీకాంత్, రాజు,శ్రీరామ్, అబిలాష్, ఆంజనేయులు, కృష్ణ,అశోక్, శ్రీనివాసులు,రవి కుమార్,నగేష్,కూన



బుచ్చయ్య, లక్ష్మి నారాయణ,పూల చంద్రయ్య,గోపాల కృష్ణ, రాఘవేందర్, రామస్వామి,శివకృష్ణ, మోహన్ లాల్, రవి,సంపత్ కుమార్,యుగంధర్,యాదగిరి,శేఖర్,సాయి,వివిధ గ్రామాల,మాజీ సర్పంచులు వార్డ్ నెంబర్లు,గ్రామ మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేసిన మంత్రిపై చీటింగ్ కేసు పెట్టాలి...

**ముత్తారం వేదికగా ఇచ్చిన బెల్ట్‌షాప్‌ల మాట ఏమైంది**


**చదువుకున్నవ్యక్తి సంస్కారం ఏంటో గమనించాలే**

**తనను దూషించడం కాదు అభివృద్ధిపై ఆలోచన చేయాలి**

**ఏడాదిలో అభివృద్ధి చేయలేని అసమర్ధుడు మంథని ఎమ్మెల్యే ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




మంథని / పెద్దపల్లి, డిసెంబర్ -13, (నేటి శుభోదయ): మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420చీటింగ్ కేసు నమోదు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చే ఏడాదైనా ఒక్క హామీని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో బాగంగా ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బెల్ట్‌షాప్‌లను తొలగించాలనే మహిళల అభ్యర్ధన మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ అధిష్టానానికి ఈ విషయం చెప్పి బెల్ట్‌షాప్‌లు లేకుండా చేస్తామని ముత్తారం వేదికగా మహిళలకు ఇచ్చిన వాగ్దానం ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. అలాగే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ హామీ ఇచ్చిన క్రమంలో ఓ మీడియా అడిగిన ప్రశ్నకు ఎవడు చెప్పాడంటూ సమాధానం ఇచ్చాడని, ఇదేనా చదువుకున్న వ్యక్తి సంస్కారం అని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి మాట్లాడుతూ చదువురాని నాయకుడి మూలంగా మంథని అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ఎద్దేవా చేశారని, కానీ ఉన్నత చదువులు చదివాడని గొప్పలు చెప్పే మంథని ఎమ్మెల్యే సంస్కారం గురించి ఆలోచన చేయాలన్నారు. గత 40ఏండ్లుగా ఒకే



తేది: 13-12-2024.

శ్రీయుత గౌరవనీయులైన డీజీపీ తెలంగాణ గారికి,

అయ్యా!

విషయం: ఎన్నికల సమయంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని, పల్లెల్లో బెల్ట్ షాపులు అరికడతామని ప్రజలను నమ్మబలికి ఎన్నికల్లో గెలిచిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన మ్యానిఫెస్టో కమిటి చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధరబాబుపై చీటింగ్ కేసు నమోదు గూర్చి.

పై విషయాన్ని పురస్కరించుకుని తమతో మనవి చేయునది ఏమనగా... 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్కల సంతకాలతో గ్యారంటీ కార్డులు ఇంటింటికి పంపిణీ చేశారు. కాని ఇప్పటికి 365 రోజులు దాటినా ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా మోసం చేశారు. దీనికంతటికి మ్యానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబే బాధ్యుడు. దానికి తోడు మంథని నియోజకవర్గంలో బెల్ట్ షాపులతో యువత తాగుబోతులుగా మారుతున్నారని, తాను అధికారంలోకి వచ్చిన వెంటనే బెల్ట్ షాపులను మూయిస్తా అని ప్రజలకు నమ్మబలికిండు. ఆ మాటలు నమ్మి ప్రజలు ఓట్లేయగా ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రి పదవి దక్కి ఏడాది గడిచినా ప్రజలకిచ్చిన హామీని మాత్రం నెరవేర్చలేదు.

కావున ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తా అని 365 రోజులు దాటినా అమలు చేయకుండా, బెల్ట్ షాపులను మూసేయకుండా మంథని ప్రజలను మోసం చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధరబాబు పై చీటింగ్ కేసు నమోదు చేసి మంథని ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి.

ఇట్లు

Putta Madhukar

పుట్ట మధూకర్,
మాజీ ఎమ్మెల్యే, మంథని.
మాజీ జడ్పీ చైర్మన్, పెద్దపల్లి.
మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్.
Cell: 9440069188

కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏం అభివృద్ధి పనులు చేశారో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తాము ప్రభుత్వ పనితీరును వైఫల్యాలను ప్రశ్నిస్తే కింది స్థాయి నాయకులతో దూషించేలా మాట్లాడించడం, తన సామాజిక వర్గ నాయకులతోనే తనపై దాడులు చేయించడం సరికాదని, మంథని అభివృద్ధిపై ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని మాట్లాడిన మంత్రి ఆనాడు ఎమ్మెల్యేగా ఇరిగేషన్ అధికారులతో సాధారణంగానే రివ్యూచేశానని, ఆ ప్రాజెక్టు పేరుతోనే తాము అధికారంలోకి వస్తామని మాట్లాడలేదా అని ఆయన ప్రశ్నించారు. ఓడేడు వంతెనపై ఆనాడు ప్రభుత్వంపై నిందెలు మోపిన మంత్రి ఈనాడు తమ ప్రభుత్వం అధికారంలోనే ఉంది కదా ఇప్పుడు ఒడేడ్ బ్రిడ్జి ఎందుకుపూర్తిచేయించడం లేదన్నారు. అలాగే కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు రహదారి నిర్మాణం కోసం కేవలం రూ.4కోట్ల నిధులు మంజూరీచేయలేకపోతున్నారని, ఈ రహదారి నిర్మాణంతో భూపాలపల్లి వెళ్లేందుకు దూరభారం తగ్గుతుందని ఆయన వివరించారు. ఏడాది కాలంలో అనేకం చేస్తామని మభ్యపెట్టి ఒక్క అభివృద్ధి పనిచేయాలని అసమర్ధుడు మంథని ఎమ్మెల్యే అని ఆయన విమర్శించారు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420కేసు నమోదు చేయాలని పోలీసులకు రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరుగుతుందని పోలీసులు స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ సమావేశం లో తగరం శంకర్ లాల్, ఏగోలపు శంకర్ గౌడ్,బీ ఆర్ ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు,బీ ఆర్ ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# జె.కె.సి.టి,ఆధ్వర్యంలో అంతర్జాతీయ మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం.....

**టాస్ వేసి క్రీడలప్రారంభించిన ఏ.ఎస్.పి,పంకజ్ కుమార్ మీనా...**

**టోర్ని విజేతకు 50,000/- వేలు రన్నర్ కు 30,000/-వేల పారితోషకం ఇస్తున్న జె.కే.సి.టి,చైర్మన్ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్.....**

**ఈటోర్నిలోఆంధ్ర,ఒరిస్సా,చతీష్ ఘడ్,రాష్ట్రలనుండి పాల్గొంటున్న 72 జట్లు...**

వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటి శుభోదయ)డిసెంబర్ 13:- అల్లూరి జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో జె.కే.సి.టి,ఆధ్వర్యంలో చింతూరు,సంతపాకాల క్రికెట్ గ్రౌండ్ నందు,ఇంటర్ స్టేట్ క్రికెట్





మెగా టోర్నమెంట్ ను చింతూరు ఎ.ఎస్.పి,పంకజ్ కుమార్ మీనా, మరియు జె.కే.సి.టి,చైర్మన్ జ మాల్ ఖాన్,శుక్రవారం, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులను ఉద్దేశించి,చింతూరు ఎ.ఎస్.పి, పంకజ్ కుమార్ మీనా! మాట్లాడుతూ!అందరూ గెలవాలని ఆడండి కానీ ఎలాగైనా గెలవాలని చీటింగ్,అర్గ్మెంట్ లు చేయవద్దని టోర్నిలో క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తి ని చాటి అందరూ మంచి ఆట ఆడాలని,నేనుకూడా సమయం దోరికితే మతో కలిసి ఆడటానికి ప్రయత్నంచేస్తానని తెలిపారు.టోర్ని నిర్వాహకులు ఇలాంటి టోర్ని ప్రారంభించి యూత్ ని ప్రోత్సహించి నందుకు వారిని అభినందించారు. జె.కే.సి.టి, చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,మాట్లాడుతూ!చింతూరు డివిజన్ మరియు ఒరిస్సా, చతీష్ ఘడ్,రాష్ట్రాల నుండి పాల్గొంటున్నా క్రీడాకారులు అందరూ మంచి ఆట ఆడాలని క్రీడాకారులను ప్రోత్సాహించడానికి ఇలాంటి సీజన్ లు ముందు మరెన్నో



నిర్వహిస్తామని క్రీడాకారులకు నా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని,చెప్పారు. క్రీడలతో పాటు విద్యలో కూడా, మనవారు రాణించి ఉన్నత శిఖరాలు చేరాలని దానికోసం నావంతు సహకారం అందిస్తానని,స్పష్టం చేశారు. యువత ఎవ్వరు,గంజాయి, గుట్కా,నాటుసారా లాంటి చెడు వ్యాసనాలకు బానిసలుగా మారోద్దని సూచించారు.తాగేవారు ఉంటే వ్యసనందూరం చేయడానికి నేను ఉచితంగా వైద్యం చేస్తానని,హామీ ఇచ్చారు.టోర్ని నిర్వహణకు సహకరిస్తున్న చింతూరు యూత్ వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపి నిర్వహణ మంచిగా జరిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు చిట్టిబాబు,పాయం వెంకయ్య, మడివి రాజు,జల్లి నరేష్,సురేష్ చౌదరి,చింతూరు సబ్ ఇన్స్పెక్టర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్,(సి.ఐ) తదితరులు పాల్గొన్నారు.



## ఎరుకోపాడు గ్రామం చివర లింగాల రోడ్డు లో తుఫాను వచ్చినప్పుడు తారు రోడ్డు పెద్ద గండి పడి వాహనాలకు ఇబ్బంది






ఎన్టీఆర్ ,తిరువూరు మండలం(**నేటి శుభోదయ**): ఎరుకోపాడు గ్రామం చివర లింగాల రోడ్డు లో తుఫాను వచ్చినప్పుడు తారు రోడ్డు పెద్ద గండి పడి వాహనాలకు ఇబ్బంది గా వున్నది కావున ఆర్ఎంపి రోడ్డువాళ్ళకి తెలియపరచగా వాళ్లు సహకరించలేదు మన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుగారి ఆదేశాల మేరకు ఉపాధి హామీ పని ద్వారా 2 ట్రిప్పులు ఇసుక ట్రాక్టర్ సహాయంతో అతి పెద్ద గండి పూడ్చడం జరిగింది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు శ్యామ్,మాజి నీటి సంఘం అధ్యక్షులు తరిగొప్పుల రంగారావు, భాస్కరావు శివరామ కృష్ణా, కొంగల బిములు ఫీల్డ్ అసిస్టెంట్ గుడిపూడి కృష్ణా టిడిపి పార్టీకార్యదర్శి కొంగల శ్రీనివాసరావు జాతీయ ఉపాధి హామీ పథకం కింద మా గ్రామం చాలా అభివృద్ధి చెందింది అని తిరువూరు మండలంలో అభివృద్ధి చెందిన గ్రామం ఎరుకపాడు తెలియజేస్తారని కొంగల శ్రీనివాసరావు

## బంగారం 9 కాసులు 50,000 డబ్బులు చోరి




ఎన్టీఆర్(**నేటి శుభోదయ**): జిల్లా తిరువూరు నియోజవర్గం గంపలగూడెం మండలం లింగాల గ్రామం కుడుపుగంటి వెంకటేశ్వర్లు మంగమ్మ ఇంటిలో బంగారం 9 కాసులు 50,000 డబ్బులు ఇవ్వడం జరిగింది 9 గంటలకు చేనుకి వెళ్లడం జరిగింది వెంకటేశ్వరావు వాళ్ళ బాబు నాలుగు గంటల ఒక నిమిషానికి ఇంటికి రావడం జరిగింది వచ్చే చూశాడు చేలోకి వెళ్లి వాళ్ళ నాన్నగారిని అడిగాడు చూసుకుంటే బంగారం డబ్బులు పోయినాయి ఎవరు చేసింది కూడా తెలియదు అనుమానంగా గంపలగూడెం ఎస్ఐ గారికి కంప్లైంట్ ఇయటం జరిగింది

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను అందజేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ..




చేవెళ్ళ నియోజకవర్గం:(**నేటి శుభోదయ**): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను అందజేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య .. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం పదిసార్లు నియోజకవర్గ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు అందజేయడం జరిగింది, ఈ విడుతలో 80 మంది లబ్ధిదారులకు 34 లక్షల 96 వేల రూపాయల విలువ గల చెక్కులను అందజేయడం జరిగింది ... అనంతరం టయోటా మోటార్స్ వారి




ఏర్పాటుచేసిన గ్రామీణ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన శాసనసభ్యులు కాలే యాదయ్య .. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట(నేటి శుభోదయ): మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామని కానం ప్రేమ్ కుమార్ గౌడ్ తెలిపారు. శుక్రవారం కేశంపేట మండలం, కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోలే పోగు లింగం భార్య తోలెపోగు హారిక ఆకస్మికంగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆయన మృతురాలు కుటుంబానికి రూ. 5 వేలు రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## లింగా నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నిషేధం

### మూడు సంవత్సరాలు జైలు శిక్ష

### జిల్లా వైద్య అధికారి డా. అన్నప్రసన్న కుమారి




మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్, డిసెంబర్ -13,(**నేటి శుభోదయ**): కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని స్కానింగ్ సెంటర్ లు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్, రెడియాలజిస్టుల తో జిల్లా వైద్య అధికారిని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. అన్నప్రసన్న కుమారి మట్లాడుతూ..... పిసి - పి ఎన్ డి టి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి, ధరల పట్టిక, వైద్యుల పేర్లు మరియు సేవల వివరాలు ప్రజలకు అగుపడే విదంగా ప్రదర్శించాలి. రిసెప్షనిస్ట్ మర్యాద పూర్వంగా వ్యవహరించాలి. ధరల మరియు సేవల గురించి వివరంగా స్కానింగ్ కొరకు వచ్చె వారికి చెప్పాలి. రికార్డులు మెయింటెన్ చేయాలి. సంబంధిత రిపోర్ట్స్ ను నెల నెల సరియైన తేది లోపు ఈ కార్యాలయంలో ఇవ్వాలి. లింగ నిర్ధారణ పరీక్షలు చేయుట చట్ట రీత్యా నేరం. ఇచ్చుట పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పబడదు అని బోర్డులు వీలు అయినన్ని స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలి అని అన్నారు. ఏదైనా స్కానింగ్ సెంటర్ లలో లింగ నిర్ధారణ చేయడం పిసి - పిఎన్డిటి యాక్ట్-1994 ప్రకారం నేరం, వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/-ల జరిమానా విదించడం జరుగుతుందని అని అన్నారు. ఈ సమావేశంలో డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), శ్రీ వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమా మరియు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల 18 మంది గైనకాలజిస్ట్ లు, ముగ్గురు రెడియాలజిస్ట్ లు పాల్గొన్నారు.




# జమిలీ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

### మతోన్మాధ వ్యతిరేక పోరాటం

### డిసెంబర్ 30 నల్లగొండలో పార్టీ శతజయంతి ప్రారంభసభ

### బలమైన ఉద్యమ నిర్మాణమే అమరులకు నివాళీ

### సి.పి.ఐ జిల్లా కౌన్సిల్లో కూనంనేని




కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం(**నేటి శుభోదయ**): జమిలీ ఎన్నికలు జరపాలని దేశ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. జమిలీ ఎన్నికల వలన లాభాలకంటే నష్టాలే ఎక్కువ ఉన్నాయని బీజేపీ అధికార కాంక్షతోనే జమిలీ ఎన్నికలను ఎజెండా మీదకు తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఖమ్మం జిల్లా సమితి సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్భవన్లో రావిశివరామకృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ఒకేదేశం ఒకే ఎన్నికఅనే నినాదం కారణంగా నిరకుషత్వం పెరిగి నియంత పాలనకు దారితీసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రాంతీయ పార్టీలకు ముఖ్యంగా రాష్ట్రాలకు సంబంధించి హక్కులకు భంగం కలిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. జమిలీ ఎన్నికలను సి.పి.ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని కూనంనేని తెలిపారు. భారత రాజ్యాంగంలో పొందు పర్చిన అనేక అంశాలను విషయంలో న్యాయస్థానాల తీర్పులు సైతం చర్చినీయాంశమవుతున్నాయని ఆయన తెలిపారు. కొన్ని అంశాలకు సంబంధించి సానుకూల తీర్పులొస్తున్నా మొత్తంగా ప్రజాభిప్రాయాన్ని ప్రస్ఫుటింపచేయడం లేదని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన కొన్ని రాష్ట్రాల ఎన్నికలను పరిశీలించినప్పుడు ఇ.వి.ఎం. దుర్వినియోగానికి సంబంధించి పలు ఆరోపణలు వచ్చాయని మారిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నేపధ్యంలో ఇ. వి. ఎంల ట్యాంపరింగులకు అవకాశం ఉందని అభివృద్ధి చెందిన దేశాలు సైతం బ్యాలెట్ను ఉపయోగిస్తున్న విషయాన్ని కూనంనేని గుర్తుచేశారు. బీజేపీ అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతుందని కులాన్ని కాదంటూనే మతాన్ని రెచ్చకొడుతుందని ఆయన ఆరోపించారు. మత ఉన్మాధం దేశానికి ప్రమాద కరంగా పరిణమించిందని లౌకిక ప్రజాస్వామిక శక్తులతో కలిసి మతోన్మాధానికి వ్యతిరేకంగా పోరాడాలని కూనంనేని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలను చీల్చడం ప్రాంతీయ పార్టీలను దెబ్బతీయడం ద్వారా బీజేపీ రాష్ట్రాలలో గెలుపు సాధిస్తుందని మహారాష్ట్రలో శివసేనను చీల్చి అదే చీలకవర్గానికి మొండి చేయి చూపిందన్నారు. ప్రపంచ వ్యాపితంగా వస్తున్న ప్రజల తీర్పులు పరిశీలిస్తే కొన్ని అధికారానికి వ్యతిరేకంగా, మరికొన్నటోట్లు స్వేచ్ఛ అనుకూలంగా తీర్పులొచ్చాయన్నారు. దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని కమ్యూనిస్టుల అవరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. ఈదశలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా పనిచేయాలని కమ్యూనిస్టుపార్టీ పిలుపు నిస్తుందన్నారు. ప్రజల సమస్యలు అభిప్రాయాలకనుగుణంగా ఐక్య ఉద్యమ నిర్మాణం అవసరమన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ శతవసంతంలోకి అడుగిడుతున్నవేళ పార్టీనిర్మాణంపై దృష్టి సారించాలని సాంబశివరావు కోరారు, బలమైన కమ్యూనిస్టు ఉద్యమనిర్మాణమే అమరులకు మనమిచ్చే నివాళీ అని కూనంనేని స్పష్టంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన గ్రామ స్థాయి నుంచి ప్రజా ఆందోళనలు ఉ ద్యమాలు చేపట్టాలన్నారు. వ్యవసాయ రంగం కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. పార్టీ శతజయంతి ప్రారంభసభ ఈనెల 30న నల్లగొండలో జరుగుతుందని, జాతీయ స్థాయి ముగింపుసభ 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగుతుందని. ఈ సందర్భంగా 2 లక్షల మందితో బహిరంగసభ నిర్వహించనున్నట్లు కూనంనేని తెలిపారు. సమావేశానికి ముందు ఇటీవల మృతి చెందిన సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్కు వివిధస్థాయిలలో పనిచేసి మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ సమావేశంలో సి,పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన తదితరులుపాల్గొన్నారు. కార్యక్రమాల నివేధికను దండి సురేష్ ప్రవేశపెట్టారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులు సహకారం కావాలి

### మండలంలో పర్యటించిన జిల్లా వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి నర్సింహా రావు.




కేశంపేట(నేటి శుభోదయ):రైతులు ఎవరు కూడా వ్యర్థాలను కాల్చరాదని,వాటిని పొలంలోనే కలిపేయాలని సూచించారు జిల్లా వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి నర్సింహా రావు.శుక్రవారం




మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి శిరీష తో కలసి పర్యటించారు.ఇందులో భాగంగా డిఏఓ. మాట్లాడుతూ,, వ్యర్థాలను కాల్చకూడదని, పొలంలోని కలిపిదున్నాలని సూచించారు.అలా దున్నడం వలన నేలకు భూసారం పెరగడమే కాకుండా సూక్ష్మ ధాతు పోషకాలతో సహా నత్రజని,భాస్వరం, పోటాషియం లభ్యం అవుతుందన్నారు.వ్యర్థాలను వరి కోయ్యలను కాల్చకుండా నేలలోనే కలిసేలా దున్ని చల్లడం వలన ఆ వ్యర్థాల త్వరగా మురిగి పోయి సేంద్రియ కర్బనం శాతం పెరిగి,నేలకు తర్వాత వేసే పంటకు బాగా ఉపయోగపడుతుందని సూచించారు.

### వ్యర్థాలు కాల్చడం వలన కలిగే నష్టాలు..

పర్యావరణ కలుషితం కావడం, సేంద్రియ కర్బనం 30-40% శాతం కోల్పోతుంది. రసాయన ఎరువులు వాడకం పెరుగు తుందన్నారు.వ్యవసాయానికి ఉపయోగపడే వింత పురుగుల సంఖ్య, సూక్ష్మజీవుల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. కావున రైతులందరూ వ్యర్థాలను కాల్చకూడదన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి వెంట ఏఈఓ. సుధ,రైతులు అమర్నాథ్ రెడ్డి,శేఖర్ రెడ్డి,యాదయ్య మొదలగు వారు ఉన్నారు...

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



(**నేటి శుభోదయ**): ప్రతినిధి తలకొండపల్లి: ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే మన ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు గ్రామానికి చెందిన పలువురికి ఈరోజు సీఎంఆర్ చెక్కులు తన క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొకురి ప్రభాకర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించుకొని హాస్పిటల్ బిల్స్ ప్రభుత్వానికి ఆన్ లైన్ లో అప్లై చేసుకున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వం వారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన చెక్కులను అందించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, చుక్కాపూర్ మాజీ ఎంపిటిసి యాదయ్య రాంపూర్ మాజీ ఎంపిటిసి టి. వెంకటయ్య వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు టి విష్ణు గౌడ్ నాయకులు కృష్ణారెడ్డి, సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి ఆర్థిక సాయం

(**నేటిశుభోదయ**):ప్రతినిధి తలకొండపల్లి :రంగారెడ్డి జిల్లా తల కొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి



గ్రామానికి చెందిన బాల్య మిత్రుడు,క్లాస్మేట్ కొమ్ము శ్రీవర్ధన్ గత కొన్నిరోజులుగా కిడ్నీకి సంబంధించిన అనారోగ్యంతో బాధపడు తున్నాడు. ప్రస్తుతం అతనికి విశ్వాస్ హాస్పిటల్ హైదరాబాద్ నందు డయాలిసిస్ వైద్యం జరుగుతున్నది.ఆ విషయం తెలుసుకున్న అతని పదవతరగతి విద్యార్థి బృందం తరపున అతనికి ఈరోజు హాస్పిటల్ కి వెళ్లి అతడిని పరామర్శించి వైద్యకర్చుల నిమిత్తం ప్రస్తుతానికి 23000/-(ఇరవై మూడు వేల రూపాయలు) అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ వర్ధన్ మిత్రులు కిరణ్,స్పర్జన్ రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఆర్థికంగా సహాయం చేసిన మిత్రులందరికీ కృతజ్ఞతలు. తన వైద్య ఖర్చుల నిమిత్తం అతనికి సహాయం చేయాలనుకునేవారు ఈ క్రింది నంబర్ కి చేయగలరు.దాతలు ముందుకు వచ్చి 96663 35113 రాగుల కిరణ్ కుమార్ కు ఫోన్ పే,గూగుల్ పే కూడా చేయవచ్చు అని తెలిపారు

## మొబైల్ యాప్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వే గుర్తిస్తారు

### దరఖాస్తుదారులు అందుబాటులో ఉండి సర్వేకు సహకరించాలి.

### సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో ఎంపీవో,ప్రత్యేక అధికారి టి.రాజారత్నం వెల్లడి.



కేశంపేట(నేటి శుభోదయ): మొబైల్ యాప్ ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు సంబందించిన సర్వే గుర్తిస్తారని,ఇందుకోసం దరఖాస్తుదారులు అందుబాటులో ఉండి సర్వేకు సహకరించాలని కోరారు మండల ప్రత్యేక అధికారి టి.రాజారత్నం..శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి శాఖ అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మొబైల్ యాప్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయుటకు అందరూ సర్వేయర్లకు కిష్టయ్య ఎంపీఓ.ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఎంపీవో మాట్లాడుతూ,,మండలంలో మొత్తము 12061 దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు రావడం జరిగినదని,ఈ దరఖాస్తులను సర్వే చేయుటకు 16.12.2024. నుండి 3012.2024 వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.సర్వే జరుగుతున్న గ్రామంలో దరఖాస్తుదారులు ఇంటి దగ్గర అందుబాటులో ఉండి అవసరమైన ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఖాళీ ప్లాటుకు సంబంధించిన పత్రాలను దగ్గర పెట్టుకుని సర్వేకు దరఖాస్తు దారులు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి టి.రాజారత్నం కోరారు.మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నెం . o91 81252 09849 ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఉదయం 10.30 నుండి సాయంత్రం 6.00 గంటల వరకు వుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యకాధికారి టి.రాజారత్నం,ఎంపీడీవో రవి చంద్ర కుమార్ రెడ్డి,యం.పి. ఒ. కిష్టయ్య మరియు సర్వేయర్లు పాల్గొన్నారు...

## ఇందిరమ్మా పథకం ఇండ్ల సర్వే పైన సిబ్బందికి అవహాణ



శంషాబాద్ ప్రతినిధి(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు సంబంధించి సర్వేయర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇండ్లు ఆప్ ద్వారా చేయవలసిన సర్వేకు సంబంధించి ఈరోజు మండల పరిషత్ కార్యాలయం నందు ట్రైనింగ్ సెషన్ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ ప్రవీణ్ కుమార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మున్ని, మండల పంచాయతీ అధికారి ఉషా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం

**భక్తిశ్రద్ధలతో పూజలు అన్నదానం చేయడంలో ఎంతో సంతృప్తి**

**నేనవత్ జ్యోతి,జైపాల్ నాయక్**






యాచారం ,నేటి శుభోదయ( డిసెంబర్ 13): మండల పరిధిలో మీసాల తండాలో అయ్యప్ప, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నేనవాత్ జ్యోతి జైపాల్ నాయక్ నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని దానాల కన్నా.. అన్నదానం ఎంతో గొప్పదని ఆయన భావించారు. స్వాములకు అన్నదానం చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుంది అని అన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు స్వాములు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఆలయ అభివృద్ధికి తన వంతు సాయం ఎప్పటికీ చేస్తానని స్వామికి మొక్కుకున్నారు. గ్రామంలో ప్రజలు, రైతులు ప్రతి ఒక్కరూ బాగుండాలని ఆయన కోరుతున్నారు.

# గర్భకోశ వ్యాధి నివారణకు చికిత్సలు చేయించుకోవాలి

**జిల్లా పశుసంవర్ధన శాఖ అధికారి మధుసూదన్**




డిసెంబర్ 13 (నేటి శుభోదయ ప్రతినిధి )మిడ్జిల్ : పశువులలో గర్భకోశ వ్యాధి నివారణకు చికిత్సలు చేయించుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ అన్నారు. శుక్రవారం మిడ్జిల్ మండల పరిధిలోని మసిగుండ్లపల్లి గ్రామంలో కృత్రిమ గర్భా ధారణ, దూడల సంరక్షణ గురించి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులకు ప్రతినిత్యం పశుగ్రాసాలతో పాటు దానా అందించాలని ఆయన అన్నారు.పశువులు రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు చేపట్టి వెంటనే పశు వైద్యాధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.గ్రామాల్లోని యువకులు పాడి పశువులతో ఉపాధి పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శివరాజ్, విజయ డైరీ మండల ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, ఏడి జగదీశ్వరి, పశు వైద్యాధికారులు రాంప్రసాద్,ఆశా రాణి, నరేందర్, గోపాలమిత్ర, సూపర్వైజర్ రవికుమార్ గౌడ్, యాదయ్య, సిబ్బంది సాగర్, సత్యం,యాదగిరి, మల్లేష్,వేణు, నరసింహ, లతోపాటు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ వేతనాలను పెంచాలి

**ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి**

**ఈ నరేష్. ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు, శోభ .కే జీ బీ వీ నాయకురాలు డిమాండ్**




**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ :13 : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నాన్ టీచింగ్ వర్కర్స్ కు కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐ ఎఫ్ టి యు) డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాల కు పిలుపునివ్వడం జరిగింది.రామగుండం మండలం లోని కుందనపల్లి.కస్తూర్బా గాంధీ పాఠశాల గేట్ ముందు కే జీ బీ వీ (ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో నాన్ టీచింగ్ వర్కర్స్ నిరసన తెలియా చేశారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, కే జీ బీ వీ నాయకురాలు శోభ లు..మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న నేటి వరకు కస్తూర్బా గాంధీ విద్యాలయాల లో పనిచేస్తున్న శ్రామిక మహిళల వేతనాల పెంపుదల గురించి ఆలోచన చేయడం లేదని , కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని అన్నారు.సంవత్సరాల తరబడి పనిచేస్తున్న గుర్తింపు లేదని, ఉద్యోగ భద్రత లేదని, సమాన పనికి సమాన వేతనం అందడం లేదని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేవని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంతో ఈ విద్యాలయాల్లో మహిళలు వెట్టిచాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ అందరినీ రెగ్యులరైజేషన్ చేసి వేతనాలు అందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎడ్ల రవికుమార్,నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐ ఎఫ్ టీ యు) మండల నాయకురాలు లలిత, జయశ్రీ, శ్రీజా, మదునమ్మ, సరోజన, అరుణ, లక్ష్మి, సుజాత,దితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కానిస్టేబుల్ అభ్యర్థులకు బిగ్ అలెర్ట్



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ) : ఏపీలో కానిస్టేబుల్ అభ్యర్థులకు స్టేజ్-2 పి ఎం టీ / పి ఈ టీ పరీక్షలపై పోలీస్ నియామక మండలి కీలక ప్రకటన చేసింది. ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపింది. ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి అభ్యర్థులు కాల్ లెటర్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని వెల్లడించింది. సందేహాలుంటే 9441450639,9100203323 నంబర్లను సంప్రదించండి.

# ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్.. ఎప్పుడంటే!



भारतीय विधिज्ञ परिषद
BAR COUNCIL OF INDIA
(Statutory Body Constituted under the Advocates Act, 1961)
21, Rouse Avenue Institutional Area, Near Bal Bhawan, New Delhi - 110002

Date: 25.10.2024

NOTIFICATION

Notification with regard to revised schedule of All India Bar Examination-XIX

Dear Candidate(s),

It is hereby notified that AIBE-XIX has been rescheduled to 22nd December 2024

The detailed revised schedule for conducting this examination is as follow:

Revised Scheduled dates for AIBE-XIX

| Activity | Important Dates |
|---|---|
| Online Registration for AIBE-XIX begins from: | September 3rd, 2024 |
| Payments through online mode for AIBE-XIX starts from: | September 3rd, 2024 |
| Online Registration for AIBE-XIXcloses on: | November 15th, 2024 |
| Last Date of Payments through online mode for AIBE-XIX: | November 18th, 2024 |
| Last date of correction in Registration Form: | November 22nd, 2024 |
| Period of online release of Admit Cards for Candidates: | December 15th, 2024 |
| Date of Examination: | December 22nd, 2024 |

విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ) : దేశవ్యాప్తంగా డిసెంబర్ 22వ తేదీన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ (ఏఐబీఈ)ను నిర్వహించనున్నారు ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లు డిసెంబర్ 15వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి తెలంగాణలో హైదరాబాద్ సెంటర్ గా ఉంది.ఏపీలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం కేంద్రాలుగా ఉన్నాయి. https://allindiabarexamination.comలో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు అన్నదానం..

కొత్తూరు నవ్య - విష్ణువర్ధన్



మంథని,డిసెంబర్ -13( నేటి శుభోదయ): మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన స్వర్గీయ గట్ల చంద్రయ్య స్మారకార్థం అమెరికాలో టెక్సాస్ లో నివాసం ఉంటున్న అతని మనుమరాలు కొత్తూరు నవ్య - విష్ణువర్ధన్ కళాశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... విద్యార్థులకి తాత పేరు మీద ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ ఏఎస్ఐ గట్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల రామ్ కుమార్, గట్ల శ్రీకాంత్ అధ్యాపకులు శ్రీధర్ రావు,ఝాన్సి, తిరుపతి ,తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీప రాణి, వనిత కుమారి, సిబ్బంది బియ్యా బాని, రాజన్న, సుజాత ,అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



# బలవంతపు బదిలీలను వ్యతిరేకిస్తూ విధులు బహిష్కరణ

**బహిష్కరించిన సింగరేణి కాంట్రాక్టు కార్మికులు**

**దిగివచ్చిన యాజమాన్యం ఆగిన బదిలీలు**




( నేటి శుభోదయ) పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి :డిసెంబర్ -13 : సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల చిన్నచిన్న తప్పిదాల వలన కార్మికులను ట్రాన్స్ఫర్లు చేయాలని నిర్ణయించి జో న్ కు నలుగురు చొప్పున బదిలీ చేస్తామని యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్ జీ 1. డివిజన్ పరిధిలోని సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు విధులు బహిష్కరించారు.కార్మిక సంఘాల నాయకులతో జీ ఎం జరిపిన చర్చల అనంతరం కాంట్రాక్టు కార్మికుల బదిలీలను నిలిపివేయడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి రిమార్కులు లేకుండా కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించుకోవాలని పని ప్రదేశాల్లో ఏమైనా సమస్యలు ఉంటే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి సమస్యను పరిష్కారం చేసుకోవాలని ఆర్ జీ 1. జీ ఎం లలిత్ కుమార్ కాంట్రాక్టు కార్మికులకు సూచించడం జరిగింది. అదేవిధంగా కార్మిక సంఘాల నాయకులు హెచ్ ఎం ఎస్ నుండి రియాజ్ హమ్మద్, సి ఐ టి యు నుండి రాజిరెడ్డి, ఐ ఎఫ్ టీ యు నుండి ఏ వెంకన్న, ఈ నరేష్, బి అశోక్ లు కార్మిక సంఘాల నాయకులు అప్పారావు లు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల వేధింపులు మానుకోవాలని చీటికి మాటికి కార్మికులను వేధింపులకు గురి చేయొద్దని ఈ సందర్భంగా యాజమాన్య దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.యాజమాన్యం వీటి పైన సానుకూలంగా స్పందించి భవిష్యత్తులో ఇలాంటివీ జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తోట వేణు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈనేపథ్యంలో విజయవాడ నగరంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నేడు ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. విజయవాడ లోని బందర్ రోడ్డుపై బస్సులు, ఆటోలకు అనుమతి లేదని చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమానికి వచ్చే వాహనాలకు మాత్రమే ఆ మార్గంలో అనుమతిస్తామని పోలీసులు వెల్లడించారు.

# అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఋణం



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15,000 కోట్ల రుణ ప్రతిపాదనకు ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) బోర్డు ఆమోదముద్ర వేసింది. ఈనెల 19న జరిగే బోర్డు సమావేశంలో ప్రపంచబ్యాంకు కూడా దీనికి ఆమోదముద్ర వేయనుంది. ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలసి ఈ రుణం ఇస్తున్నాయి.మొత్తంరుణంలో 25 శాతం.. అంటే సుమారు రూ.3,750 కోట్లు జనవరిలో విడుదలవుతుంది.

# నేడు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో కార్యక్రమం 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్న చంద్రబాబు హాజరుకానున్న కలెక్టర్లు, ఎస్పీలు, కార్యదర్శులు, టీడీపీ నాయకులు..

# నేడు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పోరుబాట

**రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో వైసీపీ పోరుబాట**




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఆంధ్రప్రదేశ్ లో మద్దతు ధర లేక అల్లాడుతున్న అన్నదాతలకు అండగా నేడు రాష్ట్రవ్యాప్తంగా పోరుబాటకు సిద్ధమైనట్లు వైసీపీ ప్రకటించింది. రైతులతో కలిసి తమ నాయకులు కలెక్టరేట్లకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రాలు అందజేస్తారని తెలిపింది. రైతుల గోడు ప్రభుత్వానికి తెలిసేలా నిరసన చేపట్టనున్నట్లు వివరించింది. ధాన్యం కొనుగోలు, రూ.20 వేలు పెట్టుబడి సాయం తదితర సమస్యలపై వైసీపీ పోరాడుతుందని మాజీ సీఎం జగన్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

# ఏపీలో ఇకపై గ్రామాల్లోనూ 'అన్న క్యాంటీన్లు'!




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఏపీలో ఇప్పటివరకు నగరాలు, పట్టణాలకే పరిమితమైన అన్న క్యాంటీన్లను గ్రామాల్లోనూ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే ఏడాది మార్చి నాటికి 63 చోట్ల వీటిని ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది. జనసాంద్రత ఎక్కువగా, 40 అడుగుల రోడ్డు సదుపాయం ఉండే ప్రాంతాలను అన్వేషించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించింది. కాగా ఇప్పటివరకు 199 అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# ఏపీలో ఇళ్లు లేని పేదలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో అర్హులైన పేదలకు త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు సీఎం చంద్రబాబు నిన్న కలెక్టర్ల సమావేశం లో ప్రకటించారు. '2029 నాటికి అర్హులందరికీ ఇళ్లు నిర్మిస్తాం. స్థలాలు లేని పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు మంజూరు చేస్తాం. ఇళ్ల నిర్మాణానికి ఎస్సీలు, చేనేతలకు అదనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75వేలు ఇస్తాం. వైసీపీ వదిలేసిన నిర్మాణాలనూ పూర్తి చేస్తాం' అని సీఎం స్పష్టం చేశారు.

# ఏపీలో ప్రమాదాల నివారణ కు ప్రభుత్వం మాస్టర్ ప్లాన్



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఏపీ రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహన ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటికి చెక్ పెట్టేందుకు వి ఎల్ డి (వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైస్ ) పేరిట సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. జీపీస్ వ్యవస్థ ఆధారంగా పనిచేసే వి ఎల్ డి పరికరాన్ని ప్రతి వాహనంలో ఏర్పాటు చేయాలని భావిస్తోంది. వీటితో పాటు వాహనాల్లో పానిక్ బటన్ ను ఏర్పాటు చేయనుంది.

# దేశంలో ప్రతి 10 లక్షల జనాభాకు 21 మంది జడ్జీలు: కేంద్రం



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): దేశంలో ప్రతి 10 లక్షల జనాభాకు 21మంది జడ్జీలు ఉన్నారని కేంద్రం తెలిపింది. దేశంలోని హైకోర్టులలో 368 ఖాళీలు ఉండగా గరిష్ఠంగా అలహాబాద్ హైకోర్టులో 79 ఉన్నాయని వెల్లడించింది.రాజ్యసభ లో ఓ ప్రశ్నకు కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సమాధానం ఇచ్చారు. జిల్లాలు, సబార్డినేట్ కోర్టుల్లో 5,262 ఖాళీలు ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.

# సోషల్ మీడియాలో సైకోల భరతం పట్టడానికి ప్రత్యేక చట్టం!



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఏపీలో అసభ్య పోస్టులు, మార్ఫింగ్ వీడియోలతో పేట్రేగిపోతున్న సోషల్ మీడియా సైకోలపై కఠిన చర్యలకు వీలుగా ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై అధ్యయనానికి మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనుంది. కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు శాంతి భద్రతలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.

# పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**2 లక్షల 50 వేలు ఎల్ వో సి మంజూరు చేయించిన మంత్రి**




మంథని, పెద్దపల్లి, డిసెంబర్ -13, (నేటి శుభోదయ): పేద ప్రజలకు, అనారోగ్య బాధితులకు, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం మీనాజీ పేట గ్రామానికి చెందిన గంగ వేణి శ్రీనివాస్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంత్రి శ్రీధర్ బాబుకు తెలపగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2 లక్షల50 వేలు బాధితుడికి తన సహాయకునితో శుక్రవారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో పత్రాలు అందజేశారు. మంత్రికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# రాజ్యాంగంపై నేడు, రేపు లోక్సభలో చర్చ



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లయిన సందర్భంగా పార్లమెంటులోని ఉభయసభల్లో నేడు, రేపు ప్రత్యేక చర్చ జరగనుంది. లోక్సభలో శుక్రవారం రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ దీనిని ప్రారంభిస్తారు. శనివారం వరకు కొనసాగే ఈ చర్చకు ముగింపుగా ప్రధాని మోదీ సమాధానం ఇస్తారు. రాజ్యసభలో ప్రత్యేక చర్చను హోంమంత్రి అమిత్ షా ఈనెల 16న ఆరంభిస్తారు. 17న ప్రధాని మోదీ ముగింపు ప్రసంగం ఉంటుంది.

# స్వర్ణాంధ్ర 2047' విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ):విజయవాడ: ఐశ్వర్య, ఆరోగ్య,ఆనందాంధ్ర ప్రదేశ్ (వెల్దీ, హెల్దీ, హ్యాపీ) సాకారమే లక్ష్యంగా 'స్వర్ణాంధ్ర ఏ 2047' విజన్ డాక్యుమెంట్ (స్వర్ణంధ్ర -2047 విషన్ డాక్యుమెంట్ )ను ఏపీ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. విజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, మంత్రులు పాల్గొన్నారు. 'పది సూత్రాలు.. ఒక విజన్' పేరిట డాక్యుమెంట్ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.

# మీడియా ప్రతినిధిని ఉద్దేశపూర్వకంగా మైకుతో కొట్టిన నటుడు మోహన్ బాబు పైన చర్యలు తీసుకోవాలి




రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): నటుడు మోహన్ బాబు కుటుంబ కలహాల నేపథ్యంలో గత వారంరోజుల రోజుల క్రితంనుంచి చోటుచేసుకుంటున్న పరినమాల నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటుచేసుకుంటాయో మీడియా ప్రతినిధులు కవరేజ్ చేసేందుకు మీడియా సంస్థలు రాత్రిపగళ్లు మోహన్ బాబు ఇంటిముందు పడిగాపులు కాస్తూ విధులు నిర్వహిస్తున్నారు. కుమారుల కలహాలు, మరోపక్క మోహన్ బాబుకు కోర్ట్ మొట్టకాయలు విటన్నిటిని జిర్ణించుకోలేక ఉన్న మోహన్ బాబును మీడియా ప్రతినిధులు మీడియతో మాట్లాడమంటే విచక్షణ కోల్పోయిన మోహన్ బాబు టివి9 మైక్ లాక్కొని మైక్ తో టీవీ9 ప్రతినిధిని తీవ్రంగా ఘయాపరిచారు. రాజేంద్రనగర్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మోహన్ బాబు పైన చర్యలు తీసుకోవాలని భారీ ర్యాలీ....... టివి9 ప్రతినిధిపై ఉద్దేశ పూర్వంగానే మోహన్ బాబు దాడి చేశారంటూ ఆరోపిస్తూ శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పిల్లర్ నంబర్ 143హైదర్ గూడా ర్యాలీ నిర్వహించారు. మోహన్ బాబు చట్టపరంగా కఠినంగా శిక్షించాలని మీడియా ప్రతినిధులు డిమాండ్ చేసి చేశారు అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరిన మీడియా ప్రతినిధులు ఆర్డిఓ కార్యాలయం చేరుకుని చేరుకున్నారు. గాయపడిన టీవీ9 ప్రతినిధికి న్యాయం జరగాలంటే మోహన్ బాబును కఠినంగా శిక్షించాలని ఆర్డీవో కార్యాలయం ముందు బైటయించి నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గండిపేట రాజేంద్రనగర్ శంషాబాద్ మండలాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ సి ఎం జగన్ అక్రమాస్తుల కేసు విచారణ జనవరి 10కి వాయిదా



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ )ఆంధ్రప్రదేశ్ : జగన్ అక్రమాస్తుల కేసుల బదిలీ, బెయిల్ రద్దు పిటిషన్లపై సుప్రీంకోర్టు లో విచారణ వాయిదా పడింది. సీబీఐ, ఈడీ కేసుల స్టేటస్ వివరాలు నిన్న సాయంత్రం ఫైల్ చేసినట్లు సీబీఐ తరఫు న్యాయవాది కోర్టుకు చెప్పారు. సీబీఐ దాఖలు చేసిన స్టేటస్ రిపోర్ట్ కాపీ తాము పరిశీలిస్తామని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం పేర్కొంది. తాము కూడా చూడటానికి కొంత సమయం కావాలని జగన్ తరఫు న్యాయవాది కోరారు. జనవరి 10న తదుపరి విచారణ చేపడతామని ధర్మాసనం తెలిపింది.

# మెలియాపుట్టిలో నకిలీ కరెన్సీ నోట్ల ముఠా అరెస్ట్

### 6 గురు నిందితుల అరెస్ట్

### వీరి వద్ద నుంచి రూ 57,25,000 స్వాదీనం



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి లో నకిలీ కరెన్సీ నోట్ల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం టెక్కలి డీఎస్పీ డిసర్ వి స్ న్ మూర్తి వారి గురించి వివరాలు తెలుపుతూ మెలియాపుట్టి మండలానికి చెందిన తమ్మిరెడ్డి రవి అనే వ్యక్తి, మెలియాపుట్టి, పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన ఐదుగురు వ్యక్తులతో కలిసి దొంగనోట్లను ముద్రించారని తెలిపారు. ఆరుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.57,25,000 నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## ఉప్పరపల్లి బిజెపి ఆఫీసులో రాజేంద్రనగర్ అసెంబ్లీ సమావేశం



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): రాజేంద్ర అసెంబ్లీ సమావేశం అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ఉప్పరపల్లి బిజెపి ఆఫీసులో జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంస్థగత ఎన్నికల అధికారి అశోక్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి లు విచ్చేశారు. పార్టీ సభ్యత కార్యక్రమం ఆక్టివ్ మెంబర్షిప్ మరియు సంస్థ గత ఎన్నికల నిర్వాహన తదితర అంశాలపై మాట్లాడారు డిసెంబర్ 17 నుండి బూత్ కమిటీలను ఏర్పాటుచేసి తద్వారా మండల కమిటీలను కూడా ఏర్పాటు చేయడం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో నాయకులుజిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్,%వీ%. కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి,జయానంద్ రెడ్డి, ఎస్ వెంకటేష్, ఎస్ విజయ్ కుమార్, ఆడికే జనార్ధన్, విక్రమ్ చారి, రావుల జగన్, బండారి బాలకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్




ముత్తారం మండల ప్రతినిధి**(నేటి శుభోదయ):** డిసెంబర్-13: ముత్తారం మండలం లోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న సంతోష్ కుమార్ ఆంగ్ల భాష బోధనపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కోదండ నాగేశ్వరరావు పర్యవేక్షణలో నుండి డాక్టరేట్ పట్టా పొందారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ కు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి,ఉపాధ్యాయుల బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

### పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ద్వారా నెలకు రూ.9,250 పొందండి




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ద్వారా నెలనెలా స్థిరమైన ఆదాయం పొందవచ్చు. దీని కింద ఒక వ్యక్తి /భార్యాభర్తలిద్దరూ ఖాతా తెరవవచ్చు. సింగిల్ ఖాతాలో గరిష్టంగా రూ.9 లక్షల వరకు, జాయింట్ ఖాతాలో రూ.15 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ప్రతి నెలా డిపాజిట్‌పై 7.4% వడ్డీ లభిస్తుంది. ఉదాహరణకు: రూ.15 లక్షలు జమ చేస్తే నెలవారీ రూ.9,250 వడ్డీ రాబడిగా పొందవచ్చు. ఐదేళ్లలో మొత్తం రూ.5.55 లక్షల వరకు కేవలం వడ్డీ రూపంలోనే సంపాదించవచ్చు.

# అల్లు అర్జున్ కు మధ్యంతర బెయిల్



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ) హైదరాబాద్ : నాంపల్లి కోర్టు కాసేపటి క్రితం 14 రోజుల రిమాండ్ విధించిన అల్లు అర్జున్కు ఊరట లభించింది. హైకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. తనపై కేసులు కొట్టేయాలని బన్నీ క్వాష్ పిటిషన్పై సుదీర్ఘ వాదనలు విన్న న్యాయమూర్తి కేసులన్నీ కొట్టేయలేమన్నారు. అయితే తాత్కాలిక ఊరటగా పూచీకత్తుతో 'పరిమిత కాల బెయిల్ ఇచ్చేందుకు సిద్ధం' అని ఆదేశాలిచ్చారు. కాగా బన్నీని పోలీసులు ఇప్పటికే చంచల్గూడ జైలుకు తరలించారు.

# ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం



ముత్తారం మండల ప్రతినిధి:**(నేటి శుభోదయ):** డిసెంబర్-13: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకము లో భాగంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులతో



ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల అర్హులను ఎలా గుర్తించాలి అనే విషయాన్ని మండల అభివృద్ధి అధికారి సురేష్ తెలియజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముత్తారం మండల కేంద్రంలో ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపీఓ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

### పేకాట, కోడి పందాలపై నిఘా ఏర్పాటు - జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపిఎస్





విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): ఎస్ రాయవరం ,డిసెంబర్ ,13 : జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపిఎస్ ., వారి ఆదేశాల మేరకు ఎస్ రాయవరం పోలీస్ స్టేషన్ పరిధి లో పి ధర్మవరం అగ్రహారం గ్రామం శివార్లలో డిసెంబరు 13 న పేకాట ఆడుతున్న వారిపై ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీ బాల సూర్యా రావు , ఎస్ రాయవరం ఎస్సై శ్రీ విభీషణ రావు , ఎలమంచిలి రూరల్ ఎస్సై శ్రీ ఉపేంద్ర మరియు సిబ్బంది రైడ్ చేసి, పేకాట ఆడుతున్న 23 గురిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి బెట్టింగులకు వినియోగిస్తున్న రూ.189000 /- ల నగదు, 18 మొబైల్ ఫోన్లు మరియు 12 మోటార్ సైకిల్ లను సీజ్ చేశారు.



## ఈ పదవి ఎవరికి వారిస్తాదో... వేచి చూడాల్సిందే....



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండల నీటి సంఘాల అధ్యక్షుల ఎన్నికల్లో ఏకగ్రీవం కోసం నాయకుల మంతనాలు...ఒక వర్గం తమ ఆస్తులను ఆది నుంచి ప్రజల కోసం త్యజించిన గోగుల కుటుంబానికా..??ఇంకో వర్గం ఆది నుంచి టీడీపీకి నమ్ముకున్న పెద్దిన కుటుంబానికా...మద్యలో ఇరుకులో పడ్డ స్థానిక నాయకులు ఈ పదవి ఎవరికి వారిస్తాదో... వేచి చూడాల్సిందే....

# పరారీలో మంచు మోహన్‌బాబు

### మోహన్‌బాబు కోసం 5 చోట్ల పోలీసుల గాలింపు

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఎక్కడా దొరకని మోహన్‌బాబు ఆచూకీ ఇప్పటికే మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు

## దోమల నిర్మూలనకు ఫిరంగి కాలువను శుభ్రం చేయించిన కౌన్సిలర్



శంషాబాద్ ప్రతినిధి(నేటి శుభోదయ):రోజురోజుకు పెరిగిపోతున్న దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా,కలరా, టైఫాడ్, వంటి విష జ్వరాలకు గురవుతున్నారని 11వార్డ్ ప్రజలు తమ గోడును స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన లావణ్య శ్రీనివాస్ గౌడ్ దోమల నిర్మూలన కోసం కారు చరణ మొదలుపెట్టారు.దోమల వృద్ధికి అసలైన కారణమైన పిరంగి నాలా కారమాను కారణమని గ్రహించిన కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ గౌడ్ జెసిబి సహాయంతో 11 వార్డులో ఉన్న ఫిరంగినాలను ప్రక్షాళన చేశారు. దోమలు అంతం అయ్యేందుకు అవసరమైన ద్రవాలు పౌడర్ చల్లారు. అలాగే చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా చేయించారు. ప్రజల ఆరోగ్యమే తనకు ముఖ్యమనివారికి ఎలాంటి సమస్యలు తలెత్తినా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న కొండ పరమేష్ గౌడ్,రాచమల్ల సురేష్, దొడ్డే పెంటయ్య, కొండ దర్శన్, కొండ శంకర్, నాగరాజు, నవీన్,వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ పిల్లర్ నెంబర్142 వద్ద శిధిలాలు తొలగించిన సాయి యాదవ్



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ చౌరస్తా పిల్లర్ నెంబర్ 142 వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన లారీ బ్రేక్ ఫెయిల్ అయిన సంఘటన తెలిసిన విషయమే కాగా నిన్న సాయంత్రం 6 గంటలవరకు శిధిలాలను తొలగించకపోవడంతో రంగంలోకి దిగిన అత్తాపూర్ డివిజన్ బీజేపీ ప్రధానకార్యదర్శి సాయి యాదవ్ స్థానిక యువకుల సహాయంతో శిథిలాలను తొలగించి బ్యారికేడ్లను యధా స్థానంలో నిలబెట్టారు. మానవతా దృక్పథంతో ప్రజల సేవ చెయడానికి తామెప్పుడు ముందుంటామన్నారు ప్రభుత్వ ఉద్యోగాల్లో జీహెచ్ఎంసీలో కొనసాగుతున్న వారు మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

# రాజేంద్రనగర్ అఖిల్ అధికారులతో కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి సమావేశం



రాజేంద్రనగర్ ప్రతినిధి (నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ గ నిర్వహించిన జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోని జియోట్యాగింగ్ పై నిర్వహించిన సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ తో కలిసి జియో టాకింగ్ విధానంపై తగిన సూచనలను సలహాలు డిసి గారితో రానున్న రోజుల్లో జీహెచ్ఎంసీ చేపట్టబోయే జియోట్యాగింగ్ పై చర్చించడం జరిగింది. సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్లో పరిధిలో అధికారులు సరైన అవగాహనతో స్థలాలు వాగులు కమ్యూనిస్టు బిల్డింగులు అద్దె భవనాలు ఇలా చాలావరకు బల్దియా పరిధిలోకి వస్తాయని ఈ యొక్క ప్రక్రియలో ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ఈ ప్రక్రియ కొనసాగాలని తెలపడం జరిగింది అదేవిధంగా జియో టాకింగ్ చేసి డిజిటల్ నంబరింగ్ విధానంపై స్థానిక కార్పొరేటర్ల సూచనలు తీసుకోవడం జరిగింది.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



విజయవాడ : స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. శుక్రవారం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో వేదిక పై ముఖ్యమంత్రి చంద్రబాబు 2047 విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరితో పాటు పలువురు మంత్రులు, కలెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. ఇప్పటికే స్టేడియంకు టిడిపి శ్రేణులు భారీ ఎత్తున చేరుకున్నారు. 500 బస్సుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు తరలి వస్తున్నారు. ఈ కార్యక్రమం నేపథ్యంలో విజయవాడ లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను కట్టుదిట్టం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి. బందర్ రోడ్డుపై ఆటోలు, బస్సుల రాకపోకలను నిషేధించారు. స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమానికి వచ్చే వాహనాలకు మాత్రమే బందర్ రోడ్డులో అనుమతి ఇస్తున్నారు. ఈ నింబంధనలను పాటిస్తూ నగరవాసులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ నేత దేవినేని అవినాష్ అరెస్ట్

విజయవాడ : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న



ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ని నడిరోడ్డుపై పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం వినతిపత్రాన్ని ఇవ్వడానికి బయలుదేరిన అవినాష్‌ను మరికొందరు వైసిపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ పోలీసుల తీరును తప్పుబట్టారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు తగవని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలవడం తప్పా అంటూ పోలీసులను నిలదీశారు. తమను ఎక్కడకు తీసుకెళుతున్నారో పోలీసులు సమాధానం చెప్పాలని అడిగారు.

## రేవంత్‌ను ఎందుకు అరెస్ట్ చేయరు: హరీష్‌రావు




హైదరాబాద్: అల్లు అర్జున్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. అసలు ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చిందెవరు?. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు? అంటూ ప్రశ్నలు గుప్పించారు. సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. దీనికి అసలు కారకులు రాష్ట్ర పాలకులే. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే అని హరీష్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్‌ని ఎందుకు అరెస్టులు చేయరు?. రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరు?. అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలి" అని హరీష్‌రావు పేర్కొన్నారు. "ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి?. ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి. ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి?. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలి. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదు" అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు.

# మోహన్ బాబు పిటిషన్.. షాకిచ్చిన హైకోర్టు!

హైదరాబాద్: టాలీవుడ్ నటుడు మోహన్‌బాబు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్




దాఖలు చేశారు. పోలీసులు ఎలాంటి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా.. ఇటీవల జల్‌పల్లిలోని ఆయన నివాసం వద్ద జరిగిన ఘటనపై పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారు. మీడియా ప్రతినిధిపై దాడి చేశారంటూ ఆయనపై హత్యాయత్నం కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై మోహన్‌బాబు మీడియాను క్షమాపణలు కోరారు. తాను చేసిన పనికి ఎంతో బాధపడుతున్నానని ఆడియో సందేశం కూడా విడుదల చేశారు. నా ఇంట్లోకి గేట్లు బద్దలు కొట్టి రావడం న్యాయమేనా? అని మోహన్ బాబు ప్రశ్నించారు. ఈ ఘటన తర్వాత మోహన్ బాబు ఆస్పత్రిలో చేరారు. చికిత్స అనంతరం గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం ఆయనకు వారం రోజుల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు వెల్లడించారు.

### హైకోర్టులో మోహన్ బాబుకు షాక్..

టాలీవుడ్ నటుడు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై నమోదైన కేసులో ఎలాంటి దర్యాప్తు, అరెస్ట్ చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలంటూ పిటిషన్‌లో కోరారు. తాజాగా ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం అభ్యర్థనను తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను హైకోర్టు వచ్చే గురువారానికి వాయిదా వేసింది.

# అల్లు అర్జున్ అరెస్ట్‌పై కేటీఆర్ కామెంట్స్

హైదరాబాద్: సినీ హీరో అల్లు అర్జున్ అరెస్ట్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు సరికాదు. హైడ్రా వల్ల ఇద్దరు చనిపోయారు. ఈ ఘటనలో సీఎం రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి. అల్లు అర్జున్ అరెస్ట్‌పై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ ట్వీట్‌లో 'సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట బాధితులకు పూర్తిగా సానుభూతి తెలుపుతాను.. కానీ ఘటనలో నిజంగా తప్పు చేసింది ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు. ఘటనకు నేరుగా బాధ్యుడు కానీ అల్లు అర్జున్‌ను సాధారణ నేరగాడిలా ట్రీట్ చేయడం సరికాదని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ తీవ్ర చర్యను ఖండిస్తున్నానని తెలిపారు. హైడ్రా కూల్చివేతలతో ఇద్దరి చావుకు బాధ్యుడైన రేవంత్ రెడ్డిని కూడా ఇదే లాజిక్‌తో అరెస్టు చేయాలని సూచించారు.

### అల్లు అర్జున్ అరెస్ట్

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో డిసెంబర్ 4న రాత్రి పుష్ప 2 ది రూల్ బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9)కు గాయాలైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌పై ఇప్పటికే నమోదు చేయగా.. తాజాగా ఈ కేసులో చిక్కడ పల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. ఈ మేరకు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పీఎస్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటనలో పోలీసులు ఇటీవలే ముగ్గురిని అరెస్ట్ చేశారు. సెక్యూరిటీగార్డ్ సహా థియేటర్ యజమాన్యానికి చెందిన మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

## వారి త్యాగం మన దేశానికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది



న్యూఢిల్లీ : 2001 డిసెంబర్ 13న సాయుధ ఇస్లామిక్ ఉగ్రవాదులు భారత పార్లమెంట్‌పై దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు ఢిల్లీ పోలీసు సిబ్బంది, ఒక సిఆర్‌పిఎఫ్ మహిళతోపాటు, ఇద్దరు పార్లమెంటు భద్రతా సిబ్బంది మృతి చెందారు. ఈ దాడిలో అమరులైన వారికి ఈరోజు (శుక్రవారం) ప్రధాని మోడీ నివాళులర్పించారు. పార్లమెంటు ఆవరణలో అమరుల చిత్రపటాలకు పూలు వేసి ప్రధాని నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోడీ '2001 పార్లమెంటు దాడిలో అమురులైన వారి త్యాగం దేశానికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది. వారి ధైర్యం, అంకితభావానికి మేము ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాము' అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. అమరవీరులకు కృతజ్ఞతతో దేశం తరపున నివాళులు అర్పిస్తున్నాము. ఇదేరోజు పార్లమెంటు హౌస్‌పై జరిగిన ఉగ్రదాడిలో అమరులైన భారతమాత వీర జవాన్లను స్మరించుకుంటున్నామని.. దేశమంతా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమై నివాళులు అర్పిస్తున్నట్లు ఖర్గే తెలిపారు. ఉగ్రవాదుల దాడి సమయంలో ప్రజాస్వామ్య దేవాలయాన్ని, దేశాన్ని రక్షించడానికి తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఈరోజు మనకు గుర్తుచేస్తుంది. ఈ దాడిలో మృతిచెందిన వీర జవాన్లకు లక్షలాది వందనాలు అని ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. గతేడాది కూడా ఇదేరోజు పార్లమెంటులో దాడి జరిగింది. ఇద్దరు అగంతకులు పార్లమెంటులోకి ప్రవేశించి రంగు పొగను వదిలారు. ఈ ఘటన కూడా దేశవ్యాప్తంగా సంచనలనం రేపింది.

## తమిళనాడులో ఓ ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం : ఏడుగురు మృతి



చెన్నై : తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. 20 మందికిపైగా గాయాలపాలయ్యారు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి సమయంలో జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి దిండిగల్ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ పూంగోడి తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కుకుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసుపత్రులకు తరలించామని కలెక్టర్ పూంగోడి తెలిపారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుపత్రికి తరలించామని ఆయన పేర్కొన్నారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. ఆసుపత్రి భవనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి వారు దర్యాప్తు చేపట్టారు.

## ప్రాణాలు తోడేస్తున్న వాయు కాలుష్యం

### ఏటా 15 లక్షల మంది బలి



న్యూఢిల్లీ : వాయు కాలుష్యం ప్రజానీకాన్ని ఊపిరాడకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏటా లక్షలాది మంది ప్రాణాలను హరిస్తోంది. మరెంతమందినో ఆస్పత్రుల పాలు చేస్తోంది. 2009-2019 మధ్యకాలంలో ఏటా పదిహేను లక్షల మందిని వాయు కాలుష్యం కాటేసిందని లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్ జరిపిన అధ్యయనం తెలిపింది. హర్యానాలోని అశోకా యూనివర్సిటీ, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ పరిశోధకులు ఈ అధ్యయనంలో భాగస్వాములయ్యారు. దేశంలోని మొత్తం 140 కోట్ల జనాభా అత్యంత ప్రమాదకరమైన పీఎం2.5 కాలుష్య స్థాయి కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఈ స్థాయిలో ఉన్న గాలిని పీలిస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. గుండె జబ్బులు, ఆస్థమా, తక్కువ బరువుతో జన్మించడం వంటి ఇబ్బందులు కలుగుతాయి. కంటిచూపు కూడా దెబ్బతినవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన కాలుష్య స్థాయి కంటే ఇది అధికం. దేశ జనాభాలో సుమారు 82 శాతం మంది వార్షిక సగటు పీఎం2.5 స్థాయిలు కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని, ఇది ఇండియన్ నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ (క్యూబిక్ మీటరుకు 40 మైక్రాన్లు) చేసిన సిఫార్సు కంటే ఎక్కువని పరిశోధక బృందం తెలిపింది. క్యూబిక్ మీటరుకు పది మైక్రాన్ల పీఎం2.5 కాలుష్యంలో వార్షిక పెరుగుదల ఉన్నట్లయితే ఏటా మృత్యువాత పడే వారి సంఖ్య 8.6 శాతం పెరగుతుందని కూడా పరిశోధకులు చెప్పారు. వాయు కాలుష్యం కారణంగా దీర్ఘకాల ఇబ్బందులు తప్పవని, దేశంలో సంభవిస్తున్న మరణాలు భయాందోళనలు కలిగిస్తున్నాయని పరిశోధక బృందం తెలిపింది. దేశంలోని అనేక ప్రాంతాలలో ప్రజలు పీఎం2.5 కాలుష్యానికి గురవుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యల్ప వార్షిక స్థాయి (2019లో క్యూబిక్ మీటరుకు 11.2 మైక్రాన్లు), అత్యధిక వార్షిక స్థాయి (2016లో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోనూ, రాజధాని న్యూఢిల్లీలోనూ క్యూబిక్ మీటరుకు 119 మైక్రాన్లు) నమోదైందని పరిశోధకులు వివరించారు.

## ఇరాన్‌తో యుద్ధం.. ట్రంప్ వ్యాఖ్యలపై టెన్షన్



వాషింగ్టన్: ఇరాన్‌తో యుద్ధంపై అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఏదైనా జరగవచ్చు' అంటూ కామెంట్స్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ఇరాన్‌పై దాడులు చేస్తారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతుండగా.. ఇరాన్‌తో యుద్ధానికి వెళ్లే అవకాశాల గురించి ప్రశ్నించగా.. ఏదైనా జరగవచ్చు.. కాలం ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియదు కదా అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో రష్యాపై ఉక్రెయిన్ క్షిపణులతో విరుచుకుపడటం అత్యంత ప్రమాదకరమైన విషయంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో, ఆయన వ్యాఖ్యలపై ఆసక్తి నెలకొంది. ట్రంప్ హయాంలో ఇరాన్‌పై దాడులు తప్పవని పరోక్షంగా వ్యాఖ్యలు చేశారని పలువురు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కూడా ఇరాన్‌ను పలుమార్లు హెచ్చరించారు. ట్రంప్ మొదటి టర్మ్‌లో 2020లో ఇరాన్‌పై వైమానిక దాడులకు ఆదేశించాడు. ఈ దాడుల్లో భాగంగా టాప్ మిలిటరీ కమాండర్ ఖాసీం సులేమానీని హతమార్చారు. 2015లో ఇరాన్‌తో బరాక్ ఒబామా కుదుర్చుకున్న అణు ఒప్పందాన్ని సైతం ట్రంప్ విరమించుకున్నారు. అదే సమయంలో ఇరాన్‌పై ట్రంప్ ఆర్థిక ఆంక్షలను సైతం విధించారు. మరోవైపు.. డొనాల్డ్ ట్రంప్‌ను ప్రఖ్యాత టైమ్ మేగజైన్ ఈ ఏటి మేటి వ్యక్తిగా గుర్తించింది. ఈ గౌరవం ఆయనకు దక్కడం ఇది రెండోసారి. 2016లోనూ ట్రంప్ 'పర్సన్ ఆఫ్ ఇయర్' అయ్యారు. ఈ క్రమంలో '2024 పర్సన్ ఆఫ్ ఇయర్ ట్రంప్' అని టైమ్స్ ఎడిటర్ ఇన్ చీఫ్ శామ్ జాకోబ్ చెప్పారు. ఈ సందర్భంగా ట్రంప్ గురువారం ఉదయం న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఓపెనింగ్ బెల్ మోగించారు.

# 'వేధింపుల' చట్టానికి కళ్లెం?



మానసిక ఒత్తిళ్లకు ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తారని హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాన్ కెస్లర్ చాన్నాళ్ల క్రితం ఒక అధ్యయనం సందర్భంగా తేల్చారు. మహిళలు ఆ ఒత్తిళ్ల పర్యవసానంగా విషాదంలో మునిగితే మగవాళ్లూ, పిల్లలూ ఆగ్రహావేశాలకు లోనవుతారని చెప్పారు. ఒత్తిళ్లకు స్పందించే విషయంలో పిల్లలూ, మగవాళ్లూ ఒకటేనని ఆమె నిశ్చితాభిప్రాయం. ఈ ధోరణికామె 'ఇరిటబుల్ మేల్ సిండ్రోమ్' అని పేరు పెట్టారు. అయితే ప్రతి ఒక్కరూ ఇలాగే ఉంటారని చెప్పలేం. బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అతుల్ సుభాష్ తన భార్యతో వచ్చిన తగాదాకు సంబంధించిన కేసుల్లో తనకూ, తన తల్లిదండ్రులకూ ఎదురైన చేదు అనుభవాలను ఏకరువు పెడుతూ ఆత్మహత్యకు పాల్పడ్డారు. దానికి ముందు విడుదల చేసిన 90 నిమిషాల వీడియో, 24 పేజీల లేఖ ఇప్పుడు న్యాయవ్యవస్థలో సైతం చర్చనీయాంశమయ్యాయి. తనపైనా, తనవాళ్లపైనా పెట్టిన 8 తప్పుడు కేసుల్లో, వాటి వెంబడి మొదలైన వేధింపుల్లో యూపీలోని ఒక ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఉన్నారన్నది ఆ రెండింటి సారాంశం. బలహీనులకు జరిగే అన్యాయాలను నివారించటానికీ, వారిని కాపాడటానికీ కొన్ని ప్రత్యేక చట్టాలూ, చర్యలూ అవసరమవుతాయి. అలాంటి చట్టాలు దుర్వినియోగమైతే అది సమాజ పురోగతికి ఆటంకం కలిగిస్తుంది. ఎందుకంటే ఆ వంకన అసలైన బాధితులకు సకాలంలో న్యాయం దక్కదు సరికదా... బలవంతులకు ఆయుధంగా మారే ప్రమాదం ఉంటుంది. మహిళలపై గృహ హింస క్రమేపీ పెరుగుతున్న వైనాన్ని గమనించి 1983లో భారతీయ శిక్షాస్మృతిలో సెక్షన్ 498ఏ చేర్చారు. అనంతర కాలంలో 2005లో గృహహింస చట్టం వచ్చింది. 498ఏ సెక్షన్ గత ఏడాది తీసు కొచ్చిన భారతీయ న్యాయసంహిత (బీఎన్‌ఎస్)లో సెక్షన్ 84గా ఉంది. అయితే అటుతర్వాత కుటుంబాల్లో మహిళలపై హింస ఆగిందా? లేదనే చెప్పాలి. సమాజంలో కొనసాగే ధోరణులకు స్పందన గానే ఏ చట్టాలైనా వస్తాయి. ఎన్నో ఉదంతాలు చోటుచేసుకున్నాక, మరెన్నో ఉద్యమాలు జరిగాక, నలుమూలల నుంచీ ఒత్తిళ్లు పెరిగాక మాత్రమే ఎంతో ఆలస్యంగా ఇలాంటి చట్టాలు వస్తాయి. బల హీనులకు ఉపయోగపడే అటువంటి చట్టాల్ని దుర్వినియోగం చేసే వారుండటం నిజంగా బాధాకరమే. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం 498ఏ వంటి చట్టాలు ఈమధ్యకాలంలో దుర్వినియోగమవుతున్న ఉదంతాలు పెరగటంపై ఆందోళన వ్యక్తం చేసింది. వ్యక్తిగత కక్షతో అత్తింటివారిపైనా, భర్తపైనా తప్పుడు కేసులు పెట్టే తీరువల్ల వివాహ వ్యవస్థ నాశన మవుతున్నదని వ్యాఖ్యానించింది. ఇప్పుడే కాదు... 2014లో కూడా సుప్రీంకోర్టు ఒక సంద ర్భంలో ఇలాంటి వ్యాఖ్యానమే చేసింది. 'భర్తలపై అలిగే భార్యలకు సెక్షన్ 498ఏ రక్షణ కవచంగా కాక ఆయుధంగా ఉపయోగపడుతోంద'ని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇకపై శిక్షాస్మృతిలోని సెక్షన్ 41కి అనుగుణంగా వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే తదుపరి చర్యలకు ఉపక్రమించాలని కూడా సూచించింది. నిజమే... ఎలాంటి చట్టాలైనా నిజమైన బాధితులకు ఉపయోగపడినట్టే, అమాయకులను ఇరికించడానికి కూడా దోహదపడుతాయి. చట్టాన్ని వినియోగించేవారిలో, అమలు చేసేవారిలో చిత్తశుద్ధి కొరవడితే జరిగేది ఇదే. ఆ తీర్పు తర్వాత గత పదేళ్లుగా వేధింపుల కేసులు నత్తనడక నడుస్తున్నాయి. అందులో నిజమైన కేసులున్నట్టే అబద్ధపు కేసులు కూడా ఉండొచ్చు. మనది పితృస్వామిక సమాజం కావటంవల్ల పుట్టినప్పటి నుంచి పెరిగి పెద్దయి కుటుంబ బాధ్యతలు మీద పడేవరకూ ఏ దశలోనూ ఆడవాళ్లపై హింస మటుమాయమైందని చెప్పలేం. వాస్తవానికి ఇందులో చాలా రకాల హింసను మన చట్టాలు అసలు హింసగానే పరిగణించవు. ఆర్థిక స్తోమత, సమాజంలో హోదా వంటివి కూడా మహిళలను ఈ హింస నుంచి కాపాడలేకపోతున్నాయన్నది వాస్తవం. ఒకనాటి ప్రముఖ నటి జీనత్ అమన్, భారత్‌లో మొట్టమొదటి లేడీ ఫిట్‌నెస్ ట్రైనర్‌గా గుర్తింపు సాధించిన నవాజ్ మోదీలు ఇందుకు ఉదాహరణ. వీరిద్దరూ తమ భర్తల నుంచి తీవ్రమైన గృహహింసను ఎదుర్కొన్నారు. జీనత్‌కు కంటి కండరాలు దెబ్బతిని కనుగుడ్డు బయటకు రాగా, దాన్ని యథాస్థితిలో ఉంచటానికి గత నలభైయేళ్లలో ఎన్ని సర్జరీలు చేయించుకున్నా ఫలితం రాలేదు. నూతన శస్త్ర చికిత్స విధానాలు అందుబాటులోకొచ్చి నిరుడు ఆమెకు విముక్తి దొరికింది. ఒకప్పుడు కట్టుబాట్లకు జడిసి, నలుగురిలో చులకనవుతామన్న భయంతో ఉండే మహిళలు ఉన్నత చదువుల వల్లా, వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశం రావటం వల్లా మారారు. వరకట్న వేధింపులు, ఇతర రకాల హింసపై కేసులు పెడుతున్నారు. ప్రశ్నిస్తున్నారు. ఇది ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే అదే సమయంలో కొందరు దుర్వినియోగం చేస్తున్న మాట కూడా వాస్తవం కావొచ్చు. అలాంటివారిని గుర్తించటానికీ, వారి ఆట కట్టించటానికీ దర్యాప్తు చేసే పోలీసు అధికారుల్లో చిత్తశుద్ధి అవసరం. ఈ విషయంలో న్యాయస్థానాల బాధ్యత కూడా ఉంటుంది. లోటుపాట్లు తప్పనిసరిగా సరిచేయాల్సిందే. కానీ ఆ వంకన అలాంటి కేసుల దర్యాప్తులో జాప్యం చోటు చేసు కోకుండా ఇతరేతర మార్గాలపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఏటా ప్రతి లక్షమంది మహిళల్లో దాదాపు ముగ్గురు వరకట్న హింసకు ప్రాణాలు కోల్పోతున్నారని నేషనల్ క్రైమ్ రికార్డుల బ్యూరో గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయం. వరకట్న నిషేధ చట్టం వచ్చి 63 ఏళ్లవుతున్నా ఇదే స్థితి ఉన్న నేపథ్యంలో ప్రస్తుత చట్టాలను నీరగార్చకుండానే ఎలాంటి జాగ్రత్తలు అవసరమో ఆలోచించాలి.

# మెరిపిస్తామని మురిపించి మోసం



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయింది. ఈ కాలంలో ఏం సాధించిందీ ప్రభుత్వం? ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ మేరకు నెరవేర్చింది? చేసింది ఎంత? చెప్పుకొన్నది ఎంత? ఏడాది పాలన ఎట్లా సాగిందో ఓ సారి చూద్దాం. ఎన్నికలకు ముందు మెరిపిస్తామని మురిపించారు. కానీ, ఇప్పుడు ఏడిపిస్తున్నరు. ఇది స్థూలంగా కాంగ్రెస్ ఏడాది పాలన. ఈ ఏడాది పాలనకు వారు ప్రజాపాలన విజయోత్సవాలు అంటున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు. ఇన్నేండ్ల తర్వాత ఇప్పుడే ప్రజాస్వామ్యం వచ్చినట్టు.. ఇప్పుడే ప్రభుత్వం ఏర్పడినట్టు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. ఏ పేరు పెట్టి ఉత్సవాలు చేసుకున్నా.. ప్రజలు ఈ పాలనను హర్షిస్తున్నారా? లేక విమర్శిస్తున్నారా? అనేది కూడా అవలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రతి సందర్భంలో ఓ నెరేషన్‌ను బిల్డప్ చేసి ప్రజల మీద రుద్దుతున్నారు కాంగ్రెస్ పాలకులు. ముఖ్యమంత్రి నుంచి మొదలుపెడితే మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందిరిదీ అదే వరుస. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచిత బస్సు పథకం మాత్రమే అమలు చేశారు. ఆ తర్వాత మిగతా వాటి ఊసే లేదు. ఇతరుల చెప్పుల్లో కాళ్లు పెట్టి 'ఇగో ఈ బ్రాండెడ్ చెప్పులు మావే' అని చెప్పుకున్నట్టు ఉంది వీళ్ల వ్యవహారం. గత ప్రభుత్వ హయాంలో సాగుతో పాటు ఇతర రంగాలు, వృత్తులు ఎలా వృద్ధి చెందాయో మనకు తెలిసిందే. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వృత్తులు, ఉపాధి మార్గాల గురించిన పట్టింపే లేదు. విద్యారంగం గురించిన సోయి లేదు. నోరు తెరిస్తే చాలు మేడిగడ్డ కుంగింది.. కరెంట్ కొనుగోళ్లకు భారీగా ఖర్చుపెట్టారని అంటున్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించకుండా ఉంటే ఈ ఏడాది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధ్యపడేదా? గత ప్రభుత్వం విజయవంతంగా అమలుచేసిన పథకాలు, కార్యక్రమాల నిర్వహణ కూడా ఈ పాలకులకు చేతకావడం లేదు. అందుకే రాష్ట్రంలో నిత్యం కోతల కరెంట్ వస్తున్నది. రైతుబంధు ఇంకా అందలేదు. గత ప్రభుత్వం నిర్మించిన థర్మల్ పవర్ ప్రాజెక్టులను అట్టహాసంగా ప్రారంభిస్తూ అప్పులు.. అప్పులు అని గావుకేకలు పెట్టడం ఎందుకు? ఎదుటివారి తప్పును ఎత్తిచూపే ముందు తమ తప్పు ఏమిటో కూడా తెలుసుకోవాలి. గత ప్రభుత్వం లక్షల కోట్ల విలువ చేసే సంపదను సృష్టించింది. భవిష్యత్తు తరాలకు భరోసా ఇచ్చింది. ఏం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయలు అప్పులు చేసింది? ఆ మొత్తాన్ని వేటిపై ఖర్చు పెట్టింది? ఏ సంపద సృష్టించేందుకు బాటలు వేసింది? ఒక్క ఏడాదిలోనే అన్నీ సాధ్యం కావు. అవుతుందని, అవ్వాలని కూడా ఎవరూ అనడం లేదు. వాస్తవాలను గుర్తించకుండా, ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చేయాలనుకోవడం తప్పు. అయితే అనుభవం ద్వారా ప్రజలకు వాస్తవాలు అవగతంలోకి వస్తాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం మర్చిపోయినట్టుంది. 2014లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే చెరువుల పూడికతీతకు పూనుకున్నది. ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. క్షణం కూడా కరెంట్ పోకుండా చర్యలు తీసుకున్నది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రచించింది. 2014-15 బడ్జెట్‌ను చూస్తే నాటి ప్రభుత్వ వాస్తవిక దూరదృష్టి అర్థమవుతుంది. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం వచ్చిన వెంటనే శ్వేతపత్రాల పేరిట ప్రజలను ఏమార్చే పనిని పెట్టుకున్నది. విద్య, వైద్యం, సాగు, తాగునీటి రంగాల విషయంలో నాటి ప్రభుత్వం సాధించిన విజయాల గురించి కేంద్రప్రభుత్వం, కేంద్ర సంస్థలు చాలాసార్లు ప్రస్తావించాయి. కాంగ్రెస్ నాయకులు కూడా పొగిడిన సందర్భాలున్నాయి. లాజికల్‌గా మాట్లాడుతూ తాము విపక్ష ఆరోపణలను తిప్పికొడుతున్నామని అనుకుంటే మొదటికే మోసం వస్తుంది. ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదు. కౌలురైతుల గురించి సోయి లేదు. రైతుకూలీల ప్రస్తావన లేదు. తెలంగాణ విధ్వంసం తప్ప పునాదులను బలపర్చాలనే భావన పాలకుల్లో ఏ మాత్రం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. తొలి ఏడాది పాలన తీరు వచ్చే నాలుగేండ్లలో ఎట్లా ఉండబోతున్నదో కండ్లకు కట్టినట్టు చూపిస్తుంది. ఈ ఏడాది కాలంలో ఒక్కటంటే ఒక్క అడుగు కూడా అభివృద్ధి దిశగా పడలేదు. రాబోయే కాలంలో ఆ దిశగా పడుతుందనే భరోసా కూడా లేదు. అప్పుల్లో ఉన్నామని, తమ వద్ద నిధులు లేవని పదే పదే చెప్తున్నారు. మన కంటే బీద రాష్ట్రాలు ఇన్ని మార్లు అప్పుల గురించి చెప్పుకోవడం లేదు. కానీ, కాంగ్రెస్ నాయకులు మాత్రం దాన్నో మంత్రంలా పఠిస్తున్నారు. పాఠంలా వల్లె వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు తమపై పెట్టిన బాధ్యతను గుర్తించడం లేదు. ఏడాది పాలన సాంతం ఏడ్చిన కన్ను తూడ్చినట్టే తప్ప కొత్తగా ఏమీ లేదు. తమను నమ్మి ఓట్లు వేసిన గ్రామాలను కాంగ్రెస్ గాలికొదిలేసింది. పాలమూరు వలసల వార్తలు మళ్లీ కనిపిస్తున్నాయి. కరెంట్ కోతలు, విత్తనాలు, ఎరువులు అందక రైతులు పడుతున్న ఇబ్బందుల వార్తలు పతాక శీర్షికలకెక్కుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు తమ తప్పులను సరిద్దుకుని ముందుకు సాగితే వారికే మంచిది. అస్తమానం గత ప్రభుత్వంపై నిందలేస్తూ కాలం గడిపితే ఏదో ఒక రోజు ప్రజలు తిరగబడతారు.

# జమిలీకి క్యాబినెట్ ఆమోదం

## రాజ్యాంగ విరుద్ధమంటున్న ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ- 'ఒకే దేశం ఒకే ఎన్నిక'కు సంబంధించిన ముసాయిదా బిల్లుకు కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపింది. గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గం సమావేశమైంది. ఈ ముసాయిదా బిల్లును ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఆ తరువాత సంబంధిత పార్లమెంటరీ కమిటీకి పంపే అవకాశం ఉంది. ఈ కమిటీ ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభల స్పీకర్లను కూడా సంప్రదించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' ప్రణాళికతో ముందుకెళ్తున్న ప్రభుత్వం లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఉన్నతస్థాయి కమిటీ చేసిన సిఫారసులకు సెప్టెంబరులోనే కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీ దేశవ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించిన తరువాత 11 సిఫారసులు చేసింది. కాగా జమిలీ రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.



### కమిటీ చేసిన 11 సిఫార్సులు

1. ప్రతి సంవత్సరం తరచూ ఎన్నికలు నిర్వహించడం ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ భారాన్ని తగ్గించడానికి ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలి. 2. మొదటి దశలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఖరారు చేస్తారు. అనంతరం, 100 రోజుల్లోపు మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. 3. సార్వత్రిక ఎన్నికల తరువాత లోక్‌సభ సమావేశమయ్యే తేదీని 'నిర్ణీత తేదీ'గా ప్రకటిస్తూ రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేయవచ్చు. 4. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు అనుగుణంగా కొత్తగా ఏర్పడే రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి తగ్గుతుంది. 5. ఈ సంస్కరణలను పర్యవేక్షించడానికి, విజయవంతంగా అమలు చేసేలా చూడటానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ సిఫారసు చేస్తుంది. 6. పంచాయతీలు, మున్సిపాలిటీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా ఆర్టికల్ 324ఏ సవరణను ప్రవేశపెట్టాలని, అన్ని ఎన్నికలకు ఏకీకృత ఓటరు జాబితా, ఫొటో ఐడీ కార్డును రూపొందించేందుకు ఆర్టికల్ 325కు సవరణ చేయాలని కమిటీ ప్రతిపాదించింది. 7. ఒకవేళ హంగ్ ఏర్పడితే లేదా అవిశ్వాస తీర్మానం ఏర్పడితే కొత్తగా ఎన్నికలు జరుగుతాయి. కానీ కొత్తగా ఎన్నికైన సభ కాలపరిమితి వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది. 8. తొలిదశలో లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో, లోక్‌సభ ఎన్నికలకు వంద రోజుల్లోనే రెండో దశలో మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. 9. హంగ్ సభ లేదా అవిశ్వాస తీర్మానం విషయంలో కొత్తగా ఎన్నికలు నిర్వహిస్తారు. కొత్తగా ఎన్నికైన లోక్‌సభ ఐదేండ్లు కొనసాగదు. గతంలో ఏర్పడిన సభకు సంబంధించి మిగిలిన పదవీకాలాన్ని మాత్రమే కొనసాగిస్తుంది. 10. సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీవీప్యాట్ వంటి నిత్యావసర పరికరాల కొనుగోలుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఎన్నికల కమిషన్‌కు సూచించారు. 11. అన్ని ఎన్నికలకు ఏకీకృత ఓటరు జాబితా, ఓటరు ఐడి కార్డు వ్యవస్థను కమిటీ ప్రతిపాదిస్తుంది, దీనికి రాష్ట్రాల ఆమోదానికి లోబడి రాజ్యాంగ సవరణ అవసరం.

# నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రెండవ సారి అవకాశం దక్కించుకున్న ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్..





(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రెండవ సారి ఎన్నికైన శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన యువ నాయకుడు అనేగౌనీ శ్రీకాంత్ గౌడ్ ను నియమిస్తూ శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త కు తప్పకుండా పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని అని ప్రకాష్ గౌడ్ అన్నారు అనంతరం నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌనీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలం లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని శక్తిగా తయ్యారు చేయడానికి నా శక్తి మేరకు కృషి చేస్తానని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ఎల్లవేళలా పని చేస్తానని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్,శంషాబాద్ మాజీ సర్పంచ్ ఆర్.గణేష్ గుప్తా,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.చంద్రారెడ్డి,నర్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్, గౌడ్,శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ కే.సుష్మ మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్,శంషాబాద్ మాజీ జెడ్.పి.టి.సి నీరటి తన్వి రాజు,మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్,చిన్న గోల్కొండ సొసైటీ చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్,పెద్దగోల్కొండ మాజీ సర్పంచ్ అనేగౌనీ నరసింహా గౌడ్,మాజీ సర్పంచ్ దండు ఇస్తారీ,కే.సుజాత వెంకటేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ లు కే. సరిత రవీందర్ నాయక్,గుడాల ఇందిర కృష్ణ గౌడ్ ల కు అనేగానీ శ్రీకాంత్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు చేశారు. నాకు ఈ పదవి వచ్చేంతవరకు నా వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తూ ప్రతి నిమిషం లో నాకు అండగా ఉంటూ నాకంటూ ఒక గుర్తింపు వొచ్చేల మద్దతు తెలిపిన ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో పాటు మండలం లో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తు గ్రామ అభివృద్ధి విషయంలో నాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తు నాకు రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పాటును అందిస్తున్న పెద్దగోల్కొండ గ్రామ ప్రజల కు,గ్రామ పెద్దలు,ముఖ్య నాయకులు,రైతుల కు అనేగౌనీ శ్రీకాంత్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## కిలో మునక్కాయలు రూ. 400, మండిస్తున్న ఆయిల్ ధరలు

రాష్ట్రవ్యాప్తంగా నిత్యావసరాల ధరలకు రెక్కలు

భారీగా పెరిగిన కూరగాయలు, పప్పు దినుసుల రేట్లు

అకాల వర్షాలతో తగ్గిన దిగుబడి, పెరిగిన ధరలు

వాపోతున్న పేద, మధ్యతరగతి ప్రజలు

పుణె మార్కెట్లో కిలో మునక్కాయలు రూ. 400-500



దాదర్: రాష్ట్రవ్యాప్తంగా పప్పు దినుసులు, కూరగాయలు ఇతర నిత్యవసర సరుకుల ధరలకు రెక్కలు వచ్చాయి. మొన్నటి వరకు స్థిరంగా ఉన్న పప్పు దినుసులు, ఉల్లి, వెల్లుల్లి, టమాటా, ఆకుకూరలు, ఇతర కూరగాయల ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఒకపక్క మహాయుతి ప్రభుత్వం లాడ్కి బహిన్ పథకం ప్రవేశపెట్టి అక్కచెల్లెళ్లను సంతోషపెడుతూనే మరోపక్క నిత్యవసర సరుకుల ధరలు అందుబాటులో లేకుండా పోయినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారిని ఇబ్బంది పెడుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొన్నటి వరకు నియంత్రణలో ఉన్న ధరలు ఇప్పుడు భారీగా పెరిగిపోవడంతో వీటిని కొనుగోలు చేసేందుకు సాధారణ, మధ్యతరగతి ప్రజలు వెనుకాడుతున్నారు.

### కోస్తే కాదు..కొనాలన్నా కన్నీళ్లే...

ముంబైసహా ఇతర ప్రధాన నగరాలన్నిటిలోనూ ప్రస్తుతం ఇదే పరిస్థితి కొనసాగుతోంది. న్యూ ముంబైలోని వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ (ఏపీఎంసీ) హోల్‌సేల్ మార్కెట్‌లో కేజీ ఉల్లి ధర రూ.40-60 ఉండగా ఇప్పుడది ఏకంగా రూ.80-100 ధర పలుకుతోంది. నాణ్యతను బట్టి కేజీ రూ.110-120 ధర కూడా పలుకుతోంది. అదేవిధంగా రూ.10-15 ధర పలికిన వివిధ ఆకు కూరలు ఇప్పుడు రూ.30-40 ధర పలుకుతున్నాయి. రాష్ట్రంలోని హోల్‌సేల్ మార్కెట్లోకి ఉల్లి దిగుమతి తగ్గిపోవడంతో సరుకు కొరత ఏర్పడింది. దీనికితోడు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఉల్లి, వెల్లుల్లితోపాటు కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. ఫలితంగా ధరలు అందుబాటులో లేకుండా పోయాయాని వ్యాపారులు చెబుతున్నారు. కూడా అపార నష్టం వాటిల్లింది. దీని ప్రభావం ధరలపై పడుతోందని వ్యాపారులు అంటున్నారు.

### వంటనూనెలదీ ఇదే దారి...

కూరగాయలు, పప్పుదినుసులతోపాటు వంటనూనెధరలు కూడా విపరీతంగా పెరిగాయి. మొన్నటి వరకు రూ.100-120 ధర పలికిన లీటరు వంటనూనె ప్యాకెట్ ఇప్పుడు ఏకంగా రూ.165 ధర పలుకుతోంది. అలాగే రూ.90 ధర పలికిన పామాయిల్ ఇప్పుడు రూ.130 పలుకుతోంది. సామాన్యులు తినే సాధారణ బియ్యం, గోధుమలు, పప్పుదినుసులు, ఆఖరుకు కొబ్బరికాయల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ఏం తిని బతకాలంటూ పేద, మధ్యతరగతి ప్రజలు వాపోతున్నారు.

## ఆర్బీఐ ఆఫీసుకు బాంబు బెదిరింపు.. పోలీసులు అలర్ట్




ఢిల్లీ: దేశంలో బాంబు బెదిరింపుల కాల్స్, మెయిల్స్ తీవ్ర కలకలం రేపుతున్నాయి. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సైతం ఇలాంటి బెదిరింపులు రావడం ఆందోళన కలిగించింది. ముంబైలోని ఆర్బీఐ కార్యాలయాన్ని పేలుడు పదార్థాలతో పేల్చేస్తామంటూ బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. వివరాల ప్రకారం.. ముంబైలోని ఆర్బీఐ కార్యాలయాన్ని పేలుడు పదార్థాలతో పేల్చేస్తామంటూ శుక్రవారం ఓ మెయిల్ వచ్చింది. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధికారిక ఈ-మెయిల్ ఐడీకి ఈ బెదిరింపు రావడం గమనార్హం. అయితే, సదరు మెయిల్‌లో బెదిరింపులు రష్యన్ భాషలో వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో, వెంటనే అప్రమత్తమైన ముంబై పోలీసులు ఆర్బీఐ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ మేరకు ఘటనపై పలు సెక్షన్ల కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మెయిల్ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నట్టు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇక, ఇటీవలి కాలంలో బెదిరింపు కాల్స్, మెయిల్స్ సంఖ్యలో పెరిగింది. ఇవాళ ఉదయం ఢిల్లీలోని దాదాపు 16 పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. గడిచిన నాలుగు రోజుల్లోనే ఢిల్లీలోని పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం ఇది రెండో సారి. మరోవైపు.. పలు విమాన సర్వీసులకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది బాంబు బెదిరింపుల సంఖ్య ఏకంగా 900పైగానే ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.

## సంబంధాల బలోపేతంపై భారత్ దృష్టి



న్యూఢిల్లీ : సరిహద్దు దేశాలతో సంబంధాల బలోపేతంపై భారత్ దృష్టి పెట్టిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. గురువారం తనను కలిసిన నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో ఈ విషయాన్ని వెల్లడించారు. 'సరిహద్దు దేశాలకే మొదటి ప్రాధాన్యత' అనే విధానాన్ని భారత్ అవలంభిస్తుందని చెప్పారు. నేపాల్ ఆర్మీ సామర్థ్యాన్ని పెంచడానికి శిక్షణ, విన్యాసాలు, రక్షణ పరికరాల సరఫరా వంటి సహాయాన్ని అందిస్తామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. రెండు దేశాల మధ్య ఉన్న ధృడమైన ద్వైపాక్షిక సంబంధాలపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముందుగా గత 70 నుంచి వస్తున్న సంప్రదాయానికి అనుగుణంగా జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌ను భారత ఆర్మీ జనరల్‌గా రాజ్‌నాథ్ సింగ్ గౌరవించారు.

## లోక్‌సభలో ప్రియాంక తొలి ప్రసంగం




న్యూఢిల్లీ : కాంగ్రెస్ నాయకురాలు, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా ఈరోజు లోక్‌సభలో తొలిసారిగా ప్రసంగించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ పెట్టారు. ఈ చర్చలో భాగంగా ప్రియాంక ప్రసంగించారు. కాగా, ప్రియాంక గాంధీ ఇటీవల జరిగిన వయనాడ్ ఉప ఎన్నికల్లో నాలుగు లక్షల మెజార్టీతో గెలుపొందారు. తన సోదరుడు రాహుల్ ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రారుబరేలీ స్థానాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి రావడంతో.. వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో వయనాడ్ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. తాజాగా జరిగిన ఉప ఎన్నికలో ప్రియాంక భారీ మెజార్టీతో గెలుపొందింది. ఎంపీగా పార్లమెంటులో అడుగుపెట్టిన తర్వాత ప్రియాంక అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రతిపక్షాలు పార్లమెంటు వెలుపల చేసే నిరసనల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు.

# సిరియాలో అనిశ్చితి!




డిసెంబరు ఎనిమిదో తేదీన అధ్యక్షుడు అసాద్ పదవి నుంచి తప్పుకొని రష్యాలో ఆశ్రయం పొందటం, టర్కీ మద్దతు ఉన్న హయత్ తహ్రిర్ అల్ షామ్(హెచ్‌టిఎస్) సాయుధ బృందం అధికారాన్ని చేపట్టడంతో దశాబ్దాలుగా అంతర్యుద్ధంలో ఉన్న సిరియాలో మరో అధ్యాయం మొదలైంది. ఇప్పటికే చింపిన విస్తరిలా తలా ఒక ప్రాంతాన్ని అదుపులో ఉంచుకున్న శక్తుల పాత్ర ఏమిటో స్పష్టంగాక ముందే ఇజ్రాయిల్ మరోసారి దాడులకు తెగబడింది. అక్కడ అసలేం జరుగు తోందో వివరాలు బయటి ప్రపంచానికి తెలియటం లేదు. రకరకాల వ్యాఖ్యానాలు, వార్తలు వెలువడుతూ గందరగోళంలోకి నెడుతు న్నాయి. పొంతన లేని ఈ సమాచారంలో ఏది నిజమో, ఏది కాదో వెంటనే నిర్ధారించటం కష్టం. కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వాన్ని నాలుగు రోజులు గడిచిన తరువాత కూడా ఏ దేశమూ గుర్తించ లేదు. పశ్చిమా సియా, మధ్య ప్రాచ్యంలో భాగమైన సిరియాతో సరిహద్దులు కలిగి ఉన్న టర్కీ, ఆర్మీనియా, ఇరాన్, ఇరాక్, సిరియాలలో కర్దులు అనే తెగ నివసించే ప్రాంతాలతో కలిపి మధ్యలో కర్దిస్తాన్ ఏర్పాటు చేయాలన్నది అమెరికా దీర్ఘకాలిక ఎత్తుగడ. దాన్ని కేంద్రంగా చేసుకొని ఆ ప్రాంతం మీద పూర్తి అదుపు కలిగి ఉండాలని చూస్తున్నది. కర్దుల ప్రాంతాలలో కొన్ని న్యాయమైన సమస్యలున్న మాట నిజం. వాటికి స్వయంపాలిత ప్రాంతాల ఏర్పాటుతో సహా ఆయా దేశాల పరిధిలో పరిష్కారం చూడాలన్నది ఒక అభిప్రాయం. ఎట్టి పరిస్థితుల్లో ప్రత్యేక దేశ ఏర్పాటు కాకూడదని ఆయా దేశాలు, ఏది ఏమైనా తమకు ఒక మాతృభూమి ఉండాలని కర్దులు దశాబ్దాల తరబడి సాయుధ పోరాటం చేస్తున్నారు, అణచివేతకు గురవుతున్నారు. సిరియాలో తన పథకాన్ని అమలుచేసేందుకు కర్దులతో పాటు ఐఎస్, ఆల్‌ఖైదా వంటి తీవ్రవాద సంస్థలను అమెరికా ప్రోత్సహిస్తున్నది, వందల కోట్ల డాలర్లు, ఆయుధాలను కుమ్మరిస్తున్నది. ఆక్రమంలోనే సిరియాలో చమురు, గ్యాస్ నిల్వలు, పంటలు పండే ప్రాంతాలను ఫ్రీ సిరియన్ ఆర్మీ సాయుధుల పేరుతో అమెరికా ఆక్రమించటమే గాక అక్కడ మిలిటరీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసింది. తాజాగా అధికారంలోకి వచ్చిన హెటిఎస్ సాయుధులు టర్కీ మద్దతుతో ఎప్పటి నుంచో కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకున్నారు. మరోవైపు గోలన్ గుట్టల ప్రాంతాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించుకుంది. ఇటీవలి వరకు అధికారంలో ఉన్న అసద్ ప్రభుత్వ మిలిటరీ, మద్దతు ఇచ్చే సాయుధ బృందాల ఆధీనంలో రాజధాని డెమాస్కస్, తదితర ప్రాంతాలు ఉన్నాయి. అసద్‌కు రష్యా, ఇరాన్ దేశాలతో పాటు హిజబుల్లా సాయుధ సంస్థ మద్దతు ఉన్న సంగతి తెలిసిందే. హెచ్‌టిఎస్‌ను ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది, దాని నేత జొలానీని గతంలో అరెస్టు చేసి జైల్లో పెట్టింది. అతను గతంలో ఆల్‌ఖైదాలో ఉన్నమాట ఎంత నిజమో తరువాత దానితో విబేధించింది కూడా అంతే నిజం. అనేక ఛాందసవాద బృందాలను అంతమొందించినట్లు కూడా చెబుతారు. అమెరికా మద్దతు ఉన్న కర్దు తిరుగుబాటుదార్లు, ఐఎస్ తీవ్రవాదులను టర్కీ వ్యతిరేకిస్తున్నది. సిరియాలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రకటన తప్ప ఇంకా అది కుదురుకోలేదు. ఇప్పటి వరకు అసద్ ప్రభుత్వాన్ని కూలదోయాలనే ఏకైక అజెండాతో పని చేసిన సంస్థలు ఇప్పుడు అధికారం కోసం కుమ్ములాడు కుంటాయా? పాలన సజావుగా సాగేందుకు అవకాశమిస్తాయా అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న. లిబియాలో తమను వ్యతిరేకించిన గడాఫీ సర్కార్‌ను కూలదోసేందుకు నాటో కూటమి అనేక సంస్థలను ప్రోత్సహించింది. ఇప్పుడవి తమలో తాము కుమ్ములాడు కుంటున్నాయి. సిరియాలో కూడా అదే జరుగుతుందా ? అసద్ రాజీనామా చేసి ప్రవాసం వెళ్లటం వెనుక ఒక అవగాహన ఉందంటూ కొందరు చెబుతున్నారు. ఆ కారణంగానే మిలిటరీ ఎలాంటి ప్రతిఘటన లేకుండా రాజధాని డమాస్కస్‌ను స్వాధీనం చేసుకొనేందుకు వీలు కల్పించిందని అంటున్నారు. తాము మద్దతిస్తున్న సాయుధ సంస్థలకు సిరియాను స్వాధీనం చేసుకొనే సత్తాలేనందున అమెరికా కూడా చూసీచూడనట్లు ఉందనేది మరొక అభిప్రాయం. అయితే అదే వాస్తవమైతే తాజాగా సిరియా మీద వందలాది వైమానిక దాడులు జరుపుతున్న ఇజ్రాయిల్ వెనుక అమెరికా హస్తం లేకుండా ఉంటుందా? సిరియాలో విజయం సాధించింది టర్కీ అని, రానున్న రోజుల్లో దాని పచర్య లుకుబడి అక్కడ కొనసాగుతుందంటు న్నారు. ఈ పరిణామాన్ని అమెరికా అంగీకరిస్తుందా ? టర్కీతో రష్యాకు కొన్ని సమస్యలున్నప్పటికీ అమెరికా ఆంక్షలను ధిక్కరించి ఎస్ 400 క్షిపణి రక్షణ వ్యవస్థలను టర్కీ కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు సిరియా ద్వారా హిజబుల్లా మిలిటెంట్లకు ఇరాన్ అందిస్తున్న ఆయుధసాయం కొనసాగుతుందా? వీటన్నింటినీ చూసినపుడు రానున్న రోజుల్లో సిరియాలో ఏం జరగనుందన్నది పెద్ద ప్రశ్న.

# అవినీతి చెద... అన్ని శాఖలూ అవినీతిమయమే



## అరికట్టడంలో వైఫల్యం

గత సంవత్సరపు అవినీతి సూచికలో మన దేశం ఏకంగా 17 స్థానాలు కోల్పోయింది. దేశాన్ని, రాష్ట్రాలను పాలించిన ప్రతి పార్టీ తాను అవినీతిని చాలా వరకూ నిర్మూలించానని గొప్పలు చెప్పుకుంటుంది. అయితే అవినీతి సూచికలో భారత్ ర్యాంక్ భారీగా పతనమవడాన్ని గమనిస్తే అనేక ప్రశ్నలు ఉదయిస్తాయి. అవినీతికి వ్యతిరేకంగా దేశంలో 2012లో ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు అదే ప్రధానాంశంగా నిలిచింది. పరిపాలనలో పెచ్చరిల్లిన అవినీతి జాడ్యంపై చర్చోపచర్చలు సాగాయి. మరి గడచిన పుష్కర కాలంలో దేశంలో అవినీతి తగ్గిపోయిందా అంటే లేదనే చెప్పాల్సి ఉంటుంది. పొరుగు దేశాలైన చైనా, భూటాన్, సింగపూర్, మలేసియా ఈ సమస్యను ఎదుర్కోవడంలో మంచి విజయాలు సాధిస్తే మనం ఎందుకు విఫలమవుతున్నాము?

ఏ దేశ చరిత్ర చూసినా

భారత్‌లో అవినీతిపై గత సంవత్సరం టీఐ సంస్థ ఓ అధ్యయనం నిర్వహించింది. ఇందుగలడందు లేడన్నట్లు దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలు పోలీస్, రెవెన్యూ,దిగువ స్థాయిలోని న్యాయ వ్యవస్థ, విద్య, ఇంజినీరింగ్ ఇలా అన్ని శాఖలూ అవినీతి నిలయాలుగా మారాయని టీఐ స్పష్టం చేసింది. దేశంలో ఆర్థిక వ్యవస్థ విస్తరించ బడుతుంటే జాతీయ రహదారులు, విద్యుత్ ప్లాంట్లు, విమానాశ్రయాల ఆధునీకరణ, కొత్త ఓడరేవులు, భారీ గృహనిర్మాణ పథకాలు, పట్టణీకరణ ప్రాజెక్టులు ఇలా అనేక మౌలిక సదుపాయాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఈ ప్రాజెక్టులలో భారీగా అవినీతి చోటుచేసుకుంటోంది.

న్యూఢిల్లీ : సంపన్న దేశాలతో పాటు వర్ధమాన దేశాలు కూడా అవినీతి సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నాయి. అమెరికాలోని పలు రైల్‌రోడ్డు ప్రాజెక్టుల్లో అవినీతి చోటుచేసుకుంది. నిషిద్ధ కాలంలో అమెరికా పోలీసు వ్యవస్థకు అవినీతి చెద పట్టింది. 1970వ దశకంలో హాంగ్‌కాంగ్‌లో 'టీ మనీ' ముడుపుల వ్యవస్థ ఉండేది. సొమ్ము ముట్టజెబితేనే ప్రాథమిక సేవలు అందుబాటులోకి వచ్చేవి. టెలిఫోన్లను ఒక చోటు నుండి మరో చోటికి మార్చడంతో మొదలుకొని అగ్నిప్రమాదం జరిగినప్పుడు సిబ్బంది రావడం వరకూ ప్రతి సేవకూ అధికారులకు ఆమ్యామ్యాలు సమర్పించాల్సిందే. ఇక జపాన్‌లో లాక్‌హెడ్ విమాన కాంట్రాక్టులు పొందేందుకు భారీగా డబ్బు ముట్టజెప్పారు. ఈ కుంభకోణం అప్పటి ప్రధాని కాకీ తనాకా అరెస్టుకు దారితీసింది. ఆయన నాలుగు సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. జర్మనీ రక్షణ మంత్రి పైన, నెదర్లాండ్స్ రాకుమారుడి పైన వచ్చిన అవినీతి ఆరోపణలు వారి రాజకీయ జీవితాన్ని బాగా దెబ్బతీశాయి. అప్పటి నుండి చాలా దేశాలు రక్షణ చర్యలు చేపట్టి తమ సమాజాలకు అవినీతి చీడ అంటకుండా జాగ్రత్త పడ్డాయి.

దిగజారుడే

వివిధ దేశాల్లో అవినీతి ఏ మేరకు ఉన్నదనే విషయాన్ని గుర్తించేందుకు ప్రామాణికమైన పద్ధతి అంటూ ఏదీ లేదు. అయితే ప్రపంచంలో ప్రధానంగా రెండు సంస్థలు అవినీతిపై సమాచారాన్ని ప్రచురిస్తున్నాయి. అవే ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ (టీఐ), ప్రపంచబ్యాంక్. ప్రపంచబ్యాంక్ తన పరిపాలనా సూచికలో భాగంగా అవినీతి సమాచారాన్ని అందిస్తోంది. 2023లో అవినీతి సూచికలో భారత్ స్థానం 93 (మొత్తం దేశాలు 180). 2018లో ఈ ర్యాంక్ 85గా ఉండేది. 2016లో మన దేశం 79వ ర్యాంకులో ఉంది. అంటే ప్రతి సంవత్సరం అవినీతిలో భారత్ ర్యాంక్ దిగజారుతోందే తప్ప మెరుగుపడుతోంది లేదు. దీనిని బట్టి అర్థమవు తోంది ఏమిటంటే గత కొన్ని సంవత్సరాల కాలంలో దేశంలో అవినీతి పెరగడమో లేదా ఇతర దేశాలు తమ పరిస్థితిని మెరుగుపరచుకోవడమో జరిగింది.

ఫలితమివ్వని ఉద్యమం

అవినీతిని అదుపు చేయడంలో వైఫల్యం చెందడం మరో కోణం నుండి కూడా ఆందోళన కలిగిస్తోంది. 2012-13లో అవినీతిపై పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ప్రజా బాహుళ్యం కలిగిన శక్తివంతులైన నేతలు అందులో భాగస్వాములయ్యారు. రాజకీయాలలో సమూల మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రజలకు నొక్కి చెప్పారు. అవినీతి కేసుల విచారణ కోసం లోకాయుక్తతో పాటు లోక్‌పాల్ తరహా వ్యవస్థ ఉండాలన్న చర్చ జరిగింది. అయితే అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కర్నాటకలో మినహా మరెక్కడా లోకాయుక్త లేదు.

వైఫల్యానికి కారణమేమిటి?

అవినీతిని అరికట్టడంలో భారత్ ఎందుకు విఫలమవుతోంది? ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ పార్టీలు కోట్లాది రూపాయలు ఖర్చు పెడతాయి. రాజకీయ పార్టీలకు ప్రైవేటు రంగం విరాళాలు అందిస్తుంది. ఇక్కడే క్విడ్ ప్రోకో మొదలవుతుంది. తమకు భారీగా వివరాలు ముట్టజెప్పే కంపెనీలు, సంస్థలకు పాలకులు వివిధ కాంట్రాక్టులు కట్టబెడుతుంటారు. సెంటర్ ఆఫ్ మీడియా స్టడీస్ అంచనా ప్రకారం 2019 లోక్‌సభ ఎన్నికల్లో వివిధ పార్టీలు కలిసి రూ.50,000 కోట్లు ఖర్చు చేశాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ఈ వ్యయం లక్ష కోట్లకు చేరిందని అంచనా. ఇదంతా రాజకీయ నాయకులు సంపాదించిన అవినీతి సొమ్మే. సామాన్యులు తమ అవసరాల కోసం అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి లంచాలు, చిన్న చిన్న బహుమతులు సమర్పించుకోవడం సర్వసాధారణమై పోయింది. ఈ జాబితాలో ఏసీలు, మొబైల్స్ వంటి ఎలక్ట్రానిక్ వినియోగ వస్తువులు ఉంటున్నాయి. బడా బాబులు కాంట్రాక్టులు పొందేందుకు అధికార గణానికి భారీగానే సొమ్ము ముట్టజెబుతుంటారు. అందుకే అధికారుల దృష్టంతా కాంట్రాక్టులు, ప్రాజెక్టుల పైనే ఉంటుంది. పెద్ద ఎత్తున లంచాలు అందుకునే అవకాశం వాటిలోనే ఉంటుంది మరి. పైగా పట్టుబడే అవకాశాలు పెద్దగా ఉండవు. అభివృద్ధికి ప్రైవేటు పెట్టుబడులు అవసరమే. అయితే ఈ తరహా పెట్టుబడులు అవినీతిని ప్రోత్సహిస్తాయి. ఈ పరిణామాలన్నీ అవినీతిని పెంచి పోషిస్తున్నాయి.




# థై థండర్ షో కోసం కియరా పాట్లు



కియారా అద్వానీ మోస్ట్ అవైటెడ్ 2025 మూవీ గేమ్ ఛేంజర్ లో నటిస్తోంది. మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్ - శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ పాన్ ఇండియన్ చిత్రాన్ని దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సలార్- కల్కి 2898 ఏడి- దేవర- పుష్ప 2 .. వంటి భారీ చిత్రాలు వరుసగా పాన్ ఇండియా హిట్లు సాధించగా, ఇప్పుడు మళ్లీ అలాంటి రికార్డ్ బ్రేకింగ్ హిట్ సాధించాలని రామ్ చరణ్ హార్డ్ వర్క్ చేస్తున్నాడు. ఇలాంటి కీలక మూవీలో కియరా లక్కీ ఛాన్స్ అందుకుంది. సంక్రాంతి బరిలో గేమ్ ఛేంజర్ రిలీజ్ కి రానుండగా, కియరా ఇప్పటికే ప్రచారం కానిచ్చేస్తోంది. పనిలో పనిగా కియరా సోషల్ మీడియాల్లోను బిజీ బిజీగా ఉంది. తాజాగా హార్పర్స్ బజార్ ఇండియా డిసెంబర్ 2024 కవర్ షూట్‌లో పాల్గొంది. కియారా మైఖేల్ కోర్స్ ఫాల్ వింటర్ 2024 కలెక్షన్ నుండి డిజైనర్ దుస్తులు ధరించి కియరా ఇచ్చిన ఫోజులు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఇందులో ఫుల్ స్లీవ్‌లు, ఓపెన్ ఫ్రంట్ భారీ సిల్హౌట్, ఎంబ్రాయిడరీ బ్రాలెట్, హై-వెయిస్ట్ బికినీ బాటమ్స్‌లో అందంగా కనిపించింది. ఫోటోషూట్ ఆద్యంతం కియరా థై స్లిట్ ఎలివేషన్ ప్రధానంగా హైలైట్ అయింది. అయితే కియరా లేటెస్ట్ ఫోటోషూట్ చూశాక తన ఫంకీ హెయిర్ స్టైల్ తన లుక్ ని పూర్తిగా మార్చేసిందని వ్యాఖ్యానించారు. కొందరు అభిమానులు తమ ఫేవరెట్ ని గుర్తు పట్టలేకపోయామని, కన్ఫ్యూజ్ అయ్యామని కూడా కామెంట్లు చేస్తున్నారు. కొందరు అభిమానులు ఈ ఫోటోషూట్ ని దీపిక పదుకొనే గత ఫోటోషూట్ తో పోలి ఉందని విశ్లేషిస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. రామ్ చరణ్ సరసన గేమ్ ఛేంజర్ చిత్రంలో కియరా నటిస్తోంది. తదుపరి హృతిక్ రోషన్- ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2లోను నటిస్తోంది. YRF గూఢచారి విశ్వంలో కియరా మొదటి సారి నటిస్తోంది.



# సాంప్రదాయ చీర కట్టులో నిధి



నాగ చైతన్యతో కలిసి సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన నిధి అగర్వాల్ ఆ వెంటనే అఖిల్ సినిమా మిస్టర్ మజ్ను సినిమాలో నటించిన విషయం తెల్సిందే. బ్యాక్ టు బ్యాక్ అక్కినేని బ్రదర్స్‌తో నటించడంతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సొంతం చేసుకోలేక పోయింది. ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచినా నిధి అగర్వాల్‌కి ఆఫర్లు మాత్రం కంటిన్యూ అవుతూ వచ్చాయి. మిస్టర్ మజ్ను తర్వాత పూరి జగన్నాధ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే అవకాశం దక్కింది. రామ్ కి జోడీగా నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద ఇస్మార్ట్ శంకర్ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్‌లో నిధి అగర్వాల్ బిజీ అయ్యింది. తెలుగుతో పాటు తమిళ్‌లోనూ ఈమె నటించే అవకాశాలు సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోలేక పోయినా తాజాగా పవన్ కళ్యాణ్‌కి జోడీగా హరి హర వీరమల్లు సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాలో ఈ అమ్మడు రాజకుమారి పాత్రలో కనిపించబోతుంది. ఆ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. సినిమాలతో కాస్త తక్కువ కనిపించినా సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా సినిమాలు చేస్తూ కనిపిస్తూ ఉంది. అందంతో ఆకట్టుకోవడంతో పాటు తనకు ఉన్న ఆసక్తితో మోడలింగ్‌లోనూ రాణిస్తూ వస్తోంది. ఏ ఔట్ ఫిట్ ధరించినా భలే అందంగా కనిపించే నిధి అగర్వాల్ తాజాగా సాంప్రదాయబద్దమైన చీర కట్టులో కనిపించి ప్రతి ఒక్కరిని సర్‌ప్రైజ్ చేసింది. అందమైన పట్టు చీర కట్టులో నిధి అగర్వాల్ ఆకట్టుకుంది అంటూ అంతా కామెంట్స్ చేస్తున్నారు. అందంగా ఉన్న నిధి అగర్వాల్‌కి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాకపోవడం విచారకరం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తో ప్రస్తుతం చేస్తున్న హరిహర వీరమల్లు సినిమా విడుదల తర్వాత కచ్చితంగా నిధి అగర్వాల్‌కి మంచి క్రేజ్ దక్కడం ఖాయం. సినిమాల్లో ఇక నుంచి బిజీ బిజీగా ఈ అమ్మడు నటించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా యంగ్ హీరోలు, యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఈమె డేట్ల కోసం ఎదురు చూసే రోజు వస్తుంది అంటూ ఇలాంటి ఫోటోలు షేర్ చేసినప్పుడు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ముందు ముందు నిధి అగర్వాల్ ఇదే అందంతో సోషల్ మీడియాలో సందడి చేస్తే కచ్చితంగా మరిన్ని సినిమాలు, అదీ కాకుండా ప్రముఖ స్టార్స్‌కి జోడీగా నటించే అవకాశాలు రావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# చీర కట్టులో నా సామిరంగ..!

కన్నడ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ క్రేజీ బాయ్ సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది. కన్నడ సినిమాల్లో ఎక్కువగా నటించిన ఈ అమ్మడు తమిళ్‌లో మొదటి సారి పట్టతు ఆసరన్‌లో నటించింది. 2022లో వచ్చిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. కన్నడంలో దక్కిన స్టార్‌డం నేపథ్యంలో తమిళ్, తెలుగు సినిమా ఇండస్ట్రీల్లో ఆఫర్లు వచ్చాయి. తెలుగులో ఈ అమ్మడు ఎంట్రీ ఇచ్చిన సమయంలో మంచి హీరోయిన్‌గా పేరు దక్కించుకుంటుందని, వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ అంతా భావించారు. తెలుగులో ఈఅమ్మడు నటించిన నాగార్జున 'నా సామిరంగ' సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అయ్యింది. అందుకే ఈ అమ్మడు మళ్లీ టాలీవుడ్‌లో కనిపించడం లేదు. కొన్ని సినిమా ఆఫర్లు వచ్చినా చిన్నా చితకా అనే ఉద్దేశ్యంతో తిరస్కరించిందని సమాచారం అందుతోంది. స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కోసం ఆషికా ఎదురు చూస్తుంది. ప్రస్తుతం ఇతర భాషల్లో రెగ్యులర్‌గా సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో పిచ్చెక్కిస్తోంది. ఇటీవల ఈ అమ్మడు షేర్ చేసిన సముద్రంపై షికారు ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఇప్పుడు చీర కట్టులో ఈ అమ్మడి యొక్క ఫోటో షూట్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఆషికాకే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు తెర తీసే విధంగా ఈ అమ్మడి యొక్క చీర కట్టు ఫోటోలు ఉన్నాయి. చీర కట్టులో నడుము నాభి అందం చూపిస్తే ఆ ఫోటోలు వైరల్ అవుతాయి. కానీ ఆషికా నడుము కనిపించకుండానే, నాభి చూపించకుండానే వైరల్ అవుతోంది. కలర్‌ఫుల్ చీర కట్టుతో ఈ అమ్మడు ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది. అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా ఈమె అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. తెలుగులో మొదటి సినిమా నిరాశ పరచడంతో కనిపించకుండా పోయిన ఆషికా రంగనాథ్‌ను ప్రేక్షకులు మళ్లీ చూడాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగులో ఈమెకు యంగ్ స్టార్ హీరోల సరసన ఆఫర్లు వస్తే చూడాలని, ఆమె ప్రతిభ, అందం ఆ సినిమాల్లో చూడాలని ఆశ పడుతున్న వారు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతానికి కన్నడం, తమిళ్ సినిమాల్లో మాత్రమే నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి.



# ప్రగ్యా కొత్త లుక్.. మతి చెడిపోవాలంతే

కంచె బ్యూటీ ప్రగ్యా జైశ్వాల్ కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. తెలుగు, హిందీ సినీరంగాల్లో ఈ ముంబై భామ అలుపెరగని ప్రయత్నం చేస్తోంది. కానీ ఆశించిన విధంగా కెరీర్ షేపప్ అవ్వలేదు. పెద్ద స్టార్ అవ్వాలని కలలుగన్నా, మెగా ఫ్యామిలీ హీరోతో తెరంగేట్రం చేసినా కానీ ఎందుకనో ఈ బ్యూటీకి తెలుగు అగ్ర హీరోలతో అవకాశాలు రాలేదు. నందమూరి బాలకృష్ణ, సల్మాన్ ఖాన్ లాంటి స్టార్లు అవకాశాలు కల్పించినా కానీ, ఆ హీరోల క్రేజ్ ముందు ప్రగ్య ప్రదర్శనకు గుర్తింపు దక్కలేదు కారణం ఏదైనా కెరీర్ జర్నీలో ఈ భామ ఆశించిన రేంజును అందుకోలేకపోయింది. అయినా నిరాశ చెందక ప్రగ్యా నిరంతర ప్రయత్నాలు, పాజిటివిటీ ఎప్పుడూ అభిమానులను ఆకర్షిస్తాయి. పడిన చోటే వెతుక్కోవడం.. ఎప్పటికైనా జాక్ పాట్ తగులుతుందనే ఆశావాదం ప్రగ్యాలో పాజిటివిటీని గుర్తు చేస్తాయి. ఇప్పటికీ ఈ బ్యూటీ తెలుగు ఫిలిం సర్కిల్స్ లో అవకాశాల వేట సాగిస్తూనే ఉంది. ఒక్క ఛాన్స్ కోసం ప్రయత్నిస్తూనే ఉంది. మరోవైపు సోషల్ మీడియాల్లో నిరంతరం తన అభిమానులను యంగేజ్ చేయడంలో ప్రగ్య దూకుడుగా వ్యవహరిస్తోంది. ప్రగ్య నిరంతర బోల్డ్ ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఇదే కేటగిరీలో ఇప్పుడు మరో బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ప్రగ్య అల్ట్రా స్టైలిష్ డిజైనర్ లుక్ తో మతులు చెడగొడుతోంది. ఈ ఫోటోషూట్ ని ఇన్ స్టాలో షేర్ చేసిన ప్రగ్య "నేను నా దుస్తులతో ఆడుకోవటాన్ని ఆనందించానని మీరు చెప్పలేరా?" అంటూ టీజ్ చేసింది. ITA అవార్డుల కోసం ఈ దుస్తులను ధరించినట్టు తెలిపింది. ఏ%ఖుఅంస్త్రఅఎ్ముఖుజ% స్టైలింగ్ చేసారని తెలిపింది. ప్రస్తుతం ఈ కొత్త లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ప్రగ్య 2024 ఆగస్టులో విడుదలైన 'ఖేల్ ఖేల్ మై' చిత్రంలో కనిపించింది. కానీ అక్షయ్ కుమార్, వాణి కపూర్, తాప్సీ లాంటి స్టార్ల నడుమ ఈ అమ్మడికి అంతగా గుర్తింపు దక్కలేదు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296